జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ | సోమవారం 4 మే 2026 | సంపుటి : 01 | సంచిక : 100 | పేజీలు : 12 | వెల :3/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఎన్నికల ఫలితాలపై దేశమంతా
# సర్వత్రా ఉత్కంఠ

- నేడే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు..
- ఫలితాల కంటే ముందు నుంచే పందాల జోరు పెరిగింది
- ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఫలితాలపై భారీగా బెట్టింగ్‌లు
- పోలీసుల నిఘా పెరగడంతో బెట్టింగ్ రాయుళ్లు కొత్త మార్గాలు ఎంచుకుని, ప్రత్యేక యాప్‌ల ద్వారా పందాలు నిర్వహిస్తున్నారనే ప్రచారం
- ఫోన్ కాల్ అవసరం లేకుండా ఆర్థిక లావాదేవీల వివరాలన్నీ యాప్ ద్వారానే జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారనే టాక్



## నిశాంత్ కుమార్ 'సద్భావ యాత్ర'

- పట్నా నుంచి ప్రారంభం
- జేడీయూ బలోపేతమే లక్ష్యం
- పట్నా నుంచి సద్భావ యాత్రను ప్రారంభించిన నిశాంత్ కుమార్
- చంపారన్ నుంచి మొదలుపెట్టిన నిశాంత్
- అన్ని వర్గాలను కలుపుకుపోవడమే ఈ యాత్ర ఉద్దేశమని వ్యాఖ్యలు

## ఇక జనాభా నియంత్రణ కాదు
# నిర్వహణ

- పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ అమలుకు ప్రభుత్వం కసరత్తు
- జనాభా నిర్వహణ పాలసీ అమలుకు ప్రభుత్వం కసరత్తు
- ఏటా 50 వేల జంటలకు ఉచితంగా ఐవీఎఫ్ సౌకర్యం
- పిల్లల పెంపకం భారంగా భావించే 53.7% ప్రజల సమస్యలపై దృష్టి



**అమరావతి**

ఇన్నాళ్లూ కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను ప్రోత్సహించిన ప్రభుత్వం, రాష్ట్రంలో జనాభా పరంగా గతి తప్పుతున్న పరిస్థితులతో అప్రమత్తమైంది. నానాటికీ యువత సంఖ్య తగ్గి వృద్ధుల జనాభా పెరుగుతుండటంతో క్షేత్రస్థాయి పరిస్థితులను చక్కదిద్దేందుకు సమాయత్తమవుతోంది. జనాభా సంఖ్యను నియంత్రించడం కంటే ప్రజల ఆరోగ్యం, కుటుంబ భద్రత, జీవన ప్రమాణాల మెరుగుపై దృష్టి పెడితే ఆరోగ్యాంధ్ర సాకారమవుతుందని భావిస్తోంది. ఈ దిశగా ఈనెల (మే) నుంచి కీలక ప్రణాళికలతో ఆరోగ్యాంధ్ర - మిగతా3లో



## ఏపీలో అరాచకం సృష్టించేందుకు
# వైకాపా యత్నం

- ప్రభుత్వం చేస్తోన్న పనులను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది
- "రాష్ట్రంలో గొడ్డలి పార్టీగా పేరు పొందిన వైకాపా..
- రాజకీయ లబ్ధి కోసం అరాచకాలు సృష్టించాలని చూస్తోంది

**రాయచోటి**

ఏపీలో కూటమి ప్రభుత్వం చేస్తోన్న పనులను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుందని మంత్రి పార్థసారథి విమర్శించారు. రాష్ట్రంలో అరాచకం సృష్టించేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో రూ.6 కోట్లతో నిర్మించనున్న శ్రీదేవకి యశోద శ్రీకృష్ణ ఆలయానికి మంత్రులు పార్థసారథి, రాంప్రసాద్‌రెడ్డి - మిగతా3లో



## అస్సాంలో కాంగ్రెస్ అలర్ట్

- ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ యత్నం?
- అస్సాంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది తామే
- రంగంలోకి ట్రబుల్ షూటర్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్
- ప్రజలు మార్పు కోరుకున్నారు
- తమ అభ్యర్థులను కాపాడుకోవడానికి తాము పూర్తి అప్రమత్తంగా ఉన్నాం

## ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో భారత్ 157 స్థానం

- దాడికి గురవుతోందని కాంగ్రెస్ ఫైర్
- భారత్‌లో పత్రికా స్వేచ్ఛపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం
- "స్వేచ్ఛాయుత పత్రికా వ్యవస్థ ప్రజాస్వామ్యానికి గొంతుక.
- అధికారానికి నిజాన్ని చెప్పే, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడానికి కృషి చేసే పాత్రికేయులకు, గొంతుకలకు సంఘీభావం ఉంటుందని వెల్లడి

## ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో
# కీలక మలుపు

- ఏపీ లిక్కర్ స్కామ్‌లో విస్తుపోయే వాస్తవాలు..
- మద్యం మాఫియా మైండ్ బ్లాక్..
- రంగంలోకి ఐటీ!
- రాష్ట్ర పోలీసుల దర్యాప్తు, ఈడీ ఎస్ఎఫ్ఐఓ విచారణల తర్వాత ఇప్పుడు ఆదాయపు పన్ను శాఖ రంగంలోకి దిగడంతో ప్రకంపనలు




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసు ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. రాష్ట్ర పోలీసుల దర్యాప్తు, ఈడీ ఎస్ఎఫ్ఐఓ విచారణల తర్వాత ఇప్పుడు ఆదాయపు పన్ను శాఖ రంగంలోకి దిగడంతో ప్రకంపనలు మొదలయ్యాయి. భారీ స్థాయిలో పన్ను ఎగవేత, నగదు అక్రమ మళ్లింపు జరిగిందన్న పక్కా సమాచారంతో అధికారులు లోతైన విచారణ ప్రారంభించారు. ఈ కుంభకోణం విలువ దాదాపు రూ. 3,500 కోట్లు ఉంటుందని ప్రాథమిక అంచనా. ఇందులో సుమారు - మిగతా3లో



## భారత్ గిన్నిస్ రికార్డు

- సముద్ర గర్భంలో అతిపెద్ద మువ్వన్నెల జెండా రెపరెపలు
- సముద్రపు అడుగున అరుదైన విన్యాసం
- 2,400 చ.మీ భారత జాతీయ జెండా ఆవిష్కరణ
- 223 మంది స్కూబా డైవర్ల సమన్వయంతో సక్సెస్

## ఒకవైపు ఎండలు,
# మరోవైపు వానలు

- ఏపీలో విభిన్న వాతావరణ పరిస్థితులు
- రాష్ట్రంలో కొనసాగుతున్న విభిన్న వాతావరణ పరిస్థితులు
- కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన ఎండ, ఇంకొన్ని చోట్ల వానలు
- పలుచోట్ల గాలులు, పిడుగుపాట్లతో కూడిన వర్షాలు



**అమరావతి**

రాష్ట్రంలో విభిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సూర్యుడు నిప్పులు చెరుగుతుంటే, ఇంకొన్ని చోట్ల వానలు దంచికొడుతున్నాయి. పలుచోట్ల ఈదురుగాలులు, పిడుగుపాట్లతో కూడిన వర్షాలు కురిశాయి. ఇవాళ 16 జిల్లాల పరిధిలోని 286 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నెల్లూరు జిల్లా గూడూరులో అత్యధికంగా 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సోమవారం కూడా 27 మండలాల్లో అధిక ఉష్ణోగ్రతలు, వడగాలుల ప్రభావం ఉండనుందని రాష్ట్ర విపత్తుల - మిగతా3లో

# ఎన్నికల ఫలితాలపై దేశమంతా సర్వత్రా ఉత్కంఠ

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై దేశవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే సర్వే సంస్థలు ఫలితాలు వెల్లడించాయి. ఈ క్రమంలో గెలిచే పార్టీలు.. వాటి సీట్ల సంఖ్యపై పందాలు జోరందుకున్నాయి. అందరి చూపు పశ్చిమబెంగాల్, తమిళనాడు ఫలితాలపైనే. దీంతో ఆ రెండు రాష్ట్రాల్లో రిజల్ట్స్‌పై బెట్టింగ్ జోరుగా సాగుతోంది. పందాలపై పోలీసుల నిఘా పెరగడంతో బెట్టింగ్ రాయుళ్లు రూట్ మార్చారు. ఐపీఎల్ తరహాలో ప్రత్యేక యాప్‌లో బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఫోన్ కాల్ అవసరం లేకుండా ఆర్థిక లావాదేవీల వివరాలన్నీ యాప్ ద్వారానే జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారనే టాక్ వినిపిస్తోంది. పోటీ ఏదైనా.. ఎక్కడైనా.. బెట్టింగ్ ఖాయం అన్నట్టుగా మారిపోయింది పరిస్థితి. ఫలానా రాష్ట్రంలో.. ఫలానా పార్టీ అధికారంలోకి రాబోతుందని.. సదరు నియోజకవర్గంలో పలానా అభ్యర్థి గెలవబోతున్నారంటూ భారీగా పందాలు కాస్తున్నారు. వందకు వెయ్యి.. వెయ్యికి లక్ష అంటూ బెట్టింగ్ బంగార్రాజులు పందాలు కాస్తున్నారు. పెద్ద లీడర్లు తలపడుతున్న నియోజకవర్గాల్లో ఎవరికి ఎంత మెజార్టీ వస్తుందన్న దానిపై పందాలు కాస్తున్నారు. ఎక్కడ ఎవరు గెలవబోతున్నారు.. అధికారంలోకి ఎవరు రాబోతున్నారు.. ప్రతీ గల్లీలో ఏ నలుగురు కలిసినా ఇదే చర్చ నడుస్తోంది.

అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాల 2026 శాసనసభ ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం మే 4న ప్రకటించనుంది. మొదట పోస్టల్ బ్యాలెట్లను, ఆ తర్వాత ఈవీఎంలలో నమోదైన ఓట్లను లెక్కించే ప్రామాణిక ప్రక్రియను అనుసరించి, సోమవారం సాయంత్రానికల్లా ఫలితం వెలువడే అవకాశం ఉంది.

**ఫలితాల తేదీ, సమయం:**

**తేదీ: మే 4, సోమవారం**

లెక్కింపు: ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది.

తొలి ట్రెండ్స్: తొలి రెండు, మూడు గంటల్లోనే ట్రెండ్స్‌పై ఓ క్లారిటీ వస్తుంది

తుది ఫలితాలు: లెక్కింపు రౌండ్ల వేగాన్ని బట్టి, బహుశా మధ్యాహ్నం లేదా సాయంత్రానికి వెలువడే అవకాశం ఉంది.

ఓట్లను ఎలా లెక్కిస్తారు?

భారత ఎన్నికలలో ఓట్ల లెక్కింపు, ఎన్నికల సంఘం పర్యవేక్షణలో ఒక క్రమబద్ధమైన, దశలవారీ ప్రక్రియను అనుసరిస్తుంది. ఇది ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లతో ప్రారంభమవుతుంది. ఈ బ్యాలెట్లను సర్వీస్



ఓటర్లు, ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది, దివ్యాంగులు వంటి నిర్దిష్ట వర్గాల వారు వేస్తారు. చట్టపరమైన నిబంధనల ప్రకారం ఈ బ్యాలెట్లను మొదట లెక్కిస్తారు, ఆ తర్వాత ముందుకు వెళ్లే ముందు వాటి మొత్తం ఓట్లను నమోదు చేస్తారు. దీని తర్వాత, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌లలో నమోదైన ఓట్లను లెక్కిస్తారు, ఈ ప్రక్రియ సాధారణంగా సుమారు 30 నిమిషాల తర్వాత ప్రారంభమవుతుంది. కాగితపు బ్యాలెట్‌ల వలె కాకుండా, అధికారులు, పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఫలితాల బటన్‌ను నొక్కినప్పుడు, ఈవీఎంలు ప్రతి అభ్యర్థికి నమోదైన మొత్తం ఓట్లను ప్రదర్శిస్తాయి. పోస్టల్ బ్యాలెట్లు, ఈవీఎం లెక్కింపులతో సహా అన్ని దశలు పూర్తయి, ధృవీకరించబడిన తర్వాత ఫలితాలు ప్రకటిస్తారు.

**ఎలక్షన్ టాప్ నైన్ న్యూస్ దిగువన చూద్దాం..**

1) ఓట్ల లెక్కింపులో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను సూపర్‌వైజర్లుగా నియమించడాన్ని సవాల్ చేస్తూ తృణమూల్ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఆదేశాలు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. కౌంటింగ్ సిబ్బందిని ఎంచుకునే స్వేచ్ఛ ఎన్నికల సంఘానికి ఉందని స్పష్టం చేసింది. శనివారం సెలవు అయినప్పటికీ ఈ పిటిషన్ విచారించేందుకు సుప్రీంకోర్టు ప్రత్యేకంగా సమావేశమైంది.

2) స్ట్రాంగ్ రూములల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తుండటంతో కౌంటింగ్ సందర్భంగా ఎన్నికల సంఘం మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. బెంగాల్‌లో లెక్కింపు సందర్భంగా 165 మంది అదనపు కౌంటింగ్ పరిశీలకులు, 77 మంది పోలీసు పరిశీలకులను నియమించింది.

3) గడిచిన రెండు నెలలుగా జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం ఉదయం ఓట్ల లెక్కింపు జరగనుంది.

4) రెండొందలకు పైగా సీట్లలో విజయం సాధించబోతున్నామని [illegible] అధ్యక్షురాలు, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పార్టీ శ్రేణులకు తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్లతో ఆమెతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఎగ్జిట్ పోల్స్ అనేవి స్టాక్‌మార్కెట్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని మమత తెలిపారు. 2021, 2024లోనూ ఇలాగే చేశారని మమత వివరించారు.

5) బెంగాల్‌లోని డైమండ్ హార్బర్, మగ్రాహాత్ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ స్టేషన్లలో రీపోలింగ్ నిర్వహించారు. మండుతున్న ఎండలను లెక్కచేయకుండా ఓటర్లు ఓటు వేశారు. మొత్తం 15 పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్‌ను ఎన్నికల అధికారులు వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు.

6) బెంగాల్‌లో రీపోలింగ్ సందర్భంగా స్థానికులు భారీ ఆందోళన చేపట్టారు. [illegible] నేతలు బెదిరిస్తున్నారని స్థానికుల నిరసనకు దిగారు. ఇళ్లకు వచ్చి వాళ్లు తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీకి ఓటెయ్యలేదన్న కోపంతో తమను బెదిరిస్తున్నారని తెలిపారు. రీపోలింగ్‌లో తమను ఓటెయ్యకుండా టీఎంసీ నేతలు అడ్డుకున్నారని ఆరోపించారు

7) పని ద్వారా బీజేపీ మళ్లీ గెలవలేదు కాబట్టే చోరీ ద్వారా తనను కాపాడుకుంటోందని అస్సాం పీసీసీ అధ్యక్షుడు గౌరవ్ గొగయ్ ఆరోపించారు. స్ట్రాంగ్ రూమ్స్ నిర్వహణలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. ఎన్నికల సంఘం ఏం చేస్తోందని ప్రశ్నించారు. స్ట్రాంగ్ రూమ్స్ లోపల బీజేపీ కార్యకర్తలు ఉంటున్నారని గొగయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

8) తమ ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు తాను గౌహతి వచ్చానని కర్నాటక డిప్యూటీ సీఎం [illegible] శివకుమార్ తెలిపారు. అస్సాంలో కాంగ్రెస్ తరపున పోటీ చేసిన అభ్యర్థులతో ఆయన భేటీ అయ్యారు. ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్ కూడా గౌహతి వచ్చారు. ఎగ్జిట్ పోల్స్‌ను తాను నమ్మనని శివకుమార్ అన్నారు.

9) తమిళనాడులో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్లలో భద్రతను బలోపేతం చేయాలని [illegible] పార్టీ డిమాండ్ చేసింది. ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అధవ అర్జున, చెన్నైలోన తమిళనాడు ఎన్నికల ప్రధానాధికారి అర్చనా పట్నాయక్‌ను కలిశారు. శ్రీరంగంలోని తమ పార్టీ కార్యాలయంపై దాడికి సంబంధించి కూడా [illegible] ఫిర్యాదు చేసింది.


# భారత్ గిన్నిస్ రికార్డు

సముద్రపు నీటి అడుగునా అతిపెద్ద మువ్వన్నెల భారత జాతీయ జెండా రెపరెపలాడింది. అండమాన్ నికోబార్ దీవుల్లోని రాధానగర్ బీచ్‌లో నిర్వహించిన ఈ అద్భుత విన్యాసంతో గిన్నిస్ వరల్డ్ రికార్డు పుటల్లోకి భారత్ ఎక్కింది. ఈ విన్యాసం అంత ఆషామాషీగా జరగలేదు. సముద్ర జలాల అడుగున భారత జాతీయ జెండాను ప్రదర్శించేందుకు 223 మంది స్కూబా డైవర్లతో కూడిన టీమ్ ఏకకాలంలో సమన్వయంతో పనిచేసింది. ఈ విన్యాసపు విజయం కచ్చితత్వం, ధైర్యం, జాతీయతా భావానికి నిదర్శనంగా నిలిచింది. ఈ అరుదైన విన్యాసంలో భారత నౌకాదళం, పోలీసు విభాగాల సిబ్బందితో పాటు ముగ్గురు స్కూలు పిల్లలు ఫతే జహాన్ సింగ్ (16), లావణ్య ఎయిర (15), రణ్ విజయ్ సింగ్ (14) కూడా పాల్గొన్నారు. ఈ రికార్డును గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధి రిషి నాథ్ అధికారికంగా ధ్రువీకరించి, లెఫ్టినెంట్ గవర్నర్ డీకే జోషికి సర్టిఫికెట్‌ను అందజేశారు. భారత్‌ను అంతర్జాతీయ స్థాయి స్కూబా డైవింగ్ హబ్‌గా గుర్తించేలా చేయడం, అడ్వెంచర్ టూరిజాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.

**సముద్ర గర్భంలో ఆవిష్కరించిన జెండా విశేషాలు**

సముద్ర గర్భంలో ఇంత పెద్ద సైజు జాతీయ జెండాను ఆవిష్కరించి గిన్నిస్ రికార్డును సృష్టించడం ఇదే తొలిసారి. 2026 మే 2న అండమాన్ నికోబార్ దీవుల్లోని ప్రఖ్యాత రాధానగర్ బీచ్‌లో ఈ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది.

సముద్ర జలాల అడుగున ఆవిష్కరించిన భారత జాతీయ జెండా సైజు 2,400 చదరపు మీటర్లు. దీని పొడవు 60



మీటర్లు, వెడల్పు 40 మీటర్లు.

ఈ రికార్డును సృష్టించిన జెండాను పాలిస్టర్ మెటీరియల్‌తో తయారు చేయించారు. సముద్ర గర్భంలో జెండాను ఆవిష్కరించేటప్పుడు ఎదురయ్యే నీటి ఒత్తిడి, సముద్రపు అలల తాకిడిని తట్టుకోవడానికి, నీటిలో చిక్కుకోకుండా సాఫీగా విచ్చుకోవడానికి ఈ మెటీరియల్‌ను ఎంచుకున్నారు. పాలిస్టర్ మెటీరియల్‌తో తయారైనందున జెండా బరువు తక్కువే.

అంతకుముందు కేవలం చేతితో వడికిన, చేతితో నేసిన ఖాదీ (కాటన్, సిల్క్, ఉన్ని) జెండాల ప్రదర్శనకు మాత్రమే అనుమతి ఉండేది. ఇప్పుడు మెషీన్ ద్వారా తయారైన పాలిస్టర్ జెండాలకు కూడా అనుమతి ఉంది.

భారత్ అసాధ్యాలను సుసాధ్యం చేస్తోంది : బీజేపీ

'ఇప్పుడు భారత్ కొత్త మైలురాళ్లను సాధించడమే కాకుండా, వాటికి సరికొత్త నిర్వచనం ఇస్తోంది. మొట్ట మొదటిసారిగా అండమాన్ నికోబార్ దీవుల్లో సముద్ర జలాల అడుగున అతిపెద్ద భారత జాతీయ జెండాను ఎగురవేయడం అద్భుతం. దీంతో మన దేశం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించింది. సముద్రపు అలల కింద జాతీయ జెండాను ఆవిష్కరించడం అనేది భారత్ కచ్చితత్వం, ధైర్యం, జాతీయతా భావాలకు ఒక శక్తివంతమైన నిదర్శనం. ఇది ఒక రికార్డు మాత్రమే కాదు. నిరంతరం తన పరిమితులను అధిగమిస్తున్న బలమైన భారతదేశానికి ప్రతిబింబం. ఒకప్పుడు అసాధ్యం అనిపించిన వాటిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతదేశం సాధిస్తోంది. ప్రపంచం దృష్టిని ఆకర్షించే ప్రమాణాలను నెలకొల్పుతోంది' అని కొనియాడుతూ బీజేపీ ఒక ట్వీట్ చేసింది.

**సముద్రపు లోతుల్లో అతిపెద్ద త్రివర్ణ పతాకం**

'అండమాన్ సముద్రపు లోతుల్లో అతిపెద్ద త్రివర్ణ పతాకం తన వైభవాన్ని ప్రదర్శిస్తూ ప్రపంచ రికార్డును నెలకొల్పింది' అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ వ్యాఖ్యానించారు. అండమాన్ నికోబార్ దీవుల్లోని సముద్ర గర్భంలో అతిపెద్ద భారత జాతీయ జెండాను ఆవిష్కరించారని ఢిల్లీకి చెందిన బీజేపీ నేత, మంత్రి పర్వేశ్ సాహిబ్ సింగ్ పేర్కొన్నారు. దీంతో మన దేశం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటును సాధించిందని తెలిపారు. ఇది మన దేశంలోని ప్రతీ పౌరుడికి గర్వకారణమని అన్నారు. ఇది ధైర్యం, క్రమశిక్షణ, అంకితభావానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని చెప్పారు. మన సైనికులు, యువత సామర్థ్యాలను ఈ విజయం ప్రతిబింబిస్తుందని వెల్లడించారు.

# ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో భారత్ 157 స్థానం

భారత్‌లో పత్రికా స్వేచ్ఛపై ఆందోళన వ్యక్తం చేసింది కాంగ్రెస్. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక 2026లో భారత్ 157వ స్థానంలో ఉందని, ఇది చాలా తీవ్రమైన అంశమని పేర్కొంది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా భారత్ పత్రికా స్వేచ్ఛ పరిస్థితిపై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. స్వేచ్ఛాయుత పత్రిక ప్రజాస్వామ్యానికి గొంతుక అని, అయితే అది దాడికి గురవుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. అలాగే అధికారానికి నిజాన్ని చెప్పే, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడానికి కృషి చేసే పాత్రికేయులకు, గొంతుకలకు సంఘీభావం తెలిపింది.

"స్వేచ్ఛాయుత పత్రికా వ్యవస్థ ప్రజాస్వామ్యానికి గొంతుక. కానీ నేడు ఆ గొంతుకపై దాడి జరుగుతోంది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా సూచిక 2026లో భారత్? 157వ స్థానంలో నిలిచింది. ఇది 'అత్యంత తీవ్రమైన' వర్గంలోకి వస్తుంది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా, అధికారానికి నిజాన్ని చెబుతూ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి పోరాడే ప్రతి నిర్భయ గొంతుకకు కాంగ్రెస్ పార్టీ దృఢంగా అండగా నిలుస్తుంది." మరోవైపు మీడియా స్వేచ్ఛ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బీజేపీ-[illegible]పై తీవ్ర విమర్శలు చేశారు. స్వతంత్ర మీడియాను శిక్షిస్తామని, విధేయతకు ప్రతిఫలం దక్కుతుందని స్పష్టమైన సందేశం ఇస్తున్నాయని ధ్వజమెత్తారు. మీడియాలోని కొన్నివర్గాలు అధికార పార్టీకి వత్తాసు పలకటానికే పరిమితం అయ్యాయని, ఎవరైనా ప్రశ్నిస్తే వారిని టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రపంచ మీడియా స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖర్గే ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ప్రపంచ మీడియా స్వేచ్ఛ సూచిలో భారత్ స్థానం 2014 నుంచి తగ్గుతూ వస్తోందన్నారు. బీజేపీ హయాంలో ప్రపంచ మీడియా స్వేచ్ఛ సూచీలో భారత్ స్థానం స్థిరంగా తగ్గుతూ 157కు పడిపోయిందన్నారు. ఈ కఠోర సత్యాన్ని ఎదుర్కొనాల్సి ఉందన్నారు. [illegible] మీడియా గొంతు నొక్కేందుకు రాజ్యాంగ సంస్థలను ఆయుధాలుగా వాడుకోవటం పెరిగిందని ఖర్గే విమర్శించారు. మీడియా స్వేచ్ఛ అంటే ప్రభుత్వ వాదనను ఎక్కువగా వినిపించి, దాని వైఫల్యాలను కప్పిపుచ్చటం కాదన్నారు. పాలకవర్గాన్ని ప్రశ్నించటం, వారు చేసే పనులను పరిశీలించి, జవాబుదారీగా చేయటమే నిజమైన మీడియా స్వేచ్ఛ అని ఎక్స్ పోస్టులో ఖర్గే పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 180 దేశాల్లో చేపట్టిన సర్వేలో భారత్ 157వ స్థానంలో నిలిచింది. కాగా గతేడాది విడుదల చేసిన జాబితాలో భారత్? 151 స్థానంలో నిలవగా, ఈ ఏడాది మరో ఆరు స్థానాలు దిగజారింది. ఈ సారి జాబితాలో తొలి స్థానంలో నార్వే, ఆ తర్వాత నెదర్లాండ్స్, ఈస్టోనియా, డెన్మార్క్, స్వీడన్ దేశాలు ఉన్నాయి. ఇక చివర్లో సౌదీ అరేబియా, ఇరాన్, చైనా, ఉత్తర కొరియా ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో జర్నలిస్టులు, మీడియాకు ఉన్న భావ ప్రకటన స్వేచ్ఛ ఆధారంగా ఫ్రాన్స్ కేంద్రంగా పనిచేసే రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఆర్ఎస్ఎఫ్) అనే సంస్థ ఏటా వరల్డ్ ప్రెస్ ఫ్రీడం ఇండెక్స్‌ను విడుదల చేస్తోంది. పత్రికా స్వేచ్ఛ పట్ల తమ నిబద్ధతను గౌరవించాల్సిన అవసరాన్ని ప్రభుత్వాలకు గుర్తు చేస్తూ మే 3న వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డేను నిర్వహిస్తున్నారు. ఇది పత్రికా స్వేచ్ఛ, వృత్తిపరమైన నైతిక విలువలకు సంబంధించిన అంశాలపై మీడియా నిపుణులు ఆత్మపరిశీలన చేసుకునేలా చేస్తోంది. పత్రికా స్వేచ్ఛ ప్రాథమిక సూత్రాలు అమలు, ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ స్థితిని అంచనా వేయడానికి, మీడియా స్వాతంత్ర్యంపై జరుగుతున్న దాడుల నుంచి రక్షించడానికి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పాత్రికేయులకు నివాళులు అర్పిస్తారు. 1991 ఏప్రిల్ 29 నుంచి మే 3 వరకు నమీబియా రాజధాని విండ్‌హోక్‌లో ఆఫ్రికాలో పత్రికా స్వేచ్ఛ, స్వతంత్రం అనే అంశంపై యునెస్కో సెమినార్ నిర్వహించింది. మే 3న పత్రికల స్వేచ్ఛ కోసం కొన్ని సూత్రాలను ప్రతిపాదించగా, దాన్నే విండ్‌హోక్ డిక్లరేషన్‌గా పేర్కొంటారు. దీనికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా ఏటా మే 3న 'ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం'గా జరుపుకోవాలని 1993, డిసెంబరులో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానించింది. 1994 నుంచి ఏటా దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ విండ్‌హోక్ ప్రకటన ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛను నిర్ధారించడానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఇది ఆఫ్రికన్ పాత్రికేయులు, మీడియా నిపుణుల మధ్య జరిగిన భావాల మార్పిడి, ఆఫ్రికాతో పాటు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో పత్రికా స్వేచ్ఛ, స్వతంత్రత, బహుళత్వాలను పెంపొందించడానికి కృషి చేసింది.

## నిశాంత్ కుమార్ 'సద్భావ యాత్ర'



బిహార్ మాజీ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కుమారుడు, జేడీయూ నేత నిశాంత్ కుమార్ ఆదివారం సద్భావ యాత్రను ప్రారంభించారు. పట్నాలోని పార్టీ కార్యాలయం నుంచి ఈ యాత్రను ప్రారంభించారు. జేడీయూ పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజలతో ప్రత్యక్షంగా కలిసేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. విలేకర్లతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'మేం ఈ యాత్రకు దీనికి సద్భావ యాత్ర అని పేరు పెట్టాం. దీని అర్థం అందరినీ కలుపుకొని వెళ్లడం. ధనికులు, పేదలు, దళితులు, అతి పేదలు, మైనారిటీల అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని వెళ్లాలి. సమాజంలో పరస్పర ప్రేమ, ఐక్యత పెంపొందించడమే లక్ష్యం. మహాత్మా గాంధీ కూడా తన మొదటి సత్యాగ్రహాన్ని చంపారన్ నుంచే ప్రారంభించారు. మా నాన్నగారు కూడా తన యాత్రలన్నీ అక్కడి నుంచే చేశారు. అదే స్ఫూర్తితో తాను కూడా యాత్రను ప్రారంభిస్తున్నా. దీని ద్వార పార్టీ కార్యకర్తలను కలవడం, వారి అభిప్రాయాలు తెలుసుకోవడం అలాగే ప్రజల సమస్యలను వినడం దీని ఉద్దేశ్యం' అని నిశాంత్ కుమారు తెలిపారు.

**తండ్రి ఆశీర్వాదంతో యాత్ర ప్రారంభం**

ఈ యాత్ర పలు దశల్లో కొనసాగుతుంది. మొదటి దశ మే 3, 4 తేదీలలో బగాహా నుంచి ప్రారంభమవుతుంది. రెండో దశ చారిత్రాత్మక ప్రాంతమైన వైశాలి నుంచి మొదలవుతుంది. యాత్ర ప్రారంభానికి ముందు నిశాంత్ కుమార్, పట్నాలోని నివాసంలో నీతీశ్ కుమార్ ఆశీర్వాదం తీసుకున్నారు. తర్వాత పార్టీ కార్యాలయానికి చేరుకుని యాత్రను ప్రారంభించారు. 2025 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నీతీశ్ కుమార్ ఉపయోగించిన ఆధునిక సౌకర్యాలతో కూడిన రథంలోనే నిశాంత్ కుమార్ యాత్ర చేయనున్నారు. ఈ సందర్భంగా జెడ్ కేటగిరీ భద్రత కల్పించారు. ఈ యాత్రలో యువ ఎమ్మెల్యేల బృందం కూడా పాల్గొంటోంది. వారిలో ఋతురాజ్, శుభానంద్ ముకేశ్, చేతన్ ఆనంద్, రుహేల్ రంజన్ ఉన్నారు. జేడీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఉమేశ్ కుష్వాహా, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు నిశాంత్‌తో కలిసి యాత్రలో పాల్గొంటున్నారు.

**నేతల అంచనాలు –భవిష్యత్ నాయకుడు**

జేడీయూ నేతలు నిశాంత్‌ను పార్టీ భవిష్యత్‌గా అభివర్ణిస్తున్నారు. ఈ యాత్ర ద్వారా నిశాంత్ కుమార్ గ్రౌండ్ స్థాయి పరిస్థితులను అర్థం చేసుకుంటారని జేడీయూ నేత శ్రవణ్ కుమార్ చెప్పారు. కార్యకర్తల డిమాండ్ మేరకే నిశాంత్ రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. మరో నేత జాతీయ ప్రతినిధి రాజీవ్ రంజన్ మాట్లాడుతూ, ప్రజల్లో నిశాంత్‌పై భారీ అంచనాలు ఉన్నాయని, పార్టీ విధానాలను ప్రజలకు చేరవేస్తారని పేర్కొన్నారు. నీతీశ్ కుమార్ నిర్మించిన వారసత్వాన్ని కొనసాగించే నాయకుడిగా నిశాంత్ ఎదగాలని అన్నారు. బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ చౌధరీ కూడా ఈ యాత్రపై పార్టీ కార్యకర్తలు, ప్రజల్లో ఉత్సాహం ఉందని తెలిపారు. జేడీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఉమేశ్ కుష్వాహా ఈ యాత్ర ప్రజలతో నేరుగా మమేకం కావడానికి, వారి సమస్యలను పరిష్కరించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి వరకు ఇప్పటివరకు రాజకీయాలకు దూరంగా ఉన్న నిశాంత్ కుమార్, నీతీశ్ రాజ్యసభకు నామినేషన్ దాఖలుచేసిన కొన్ని రోజుల తర్వాత రాజకీయాల్లో అడుగుపెట్టారు. మార్చి 8న అధికారికంగా జేడీయూలో పార్టీలో చేరారు. జేడీయూలో కీలక నాయకుడిగా ఎదుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలగిన తర్వాత, జేడీయూ నాయకులు, కార్యకర్తలు ఇప్పుడు నిశాంత్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఈ సద్భావ యాత్ర ద్వారా ప్రజలతో మమేకమై, పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు.

## అస్సాంలో కాంగ్రెస్ అలర్ట్..



**డిస్పూర్:** అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు కౌంట్‌డౌన్ సమీపిస్తున్న తరుణంలో రాజకీయ రసవత్తర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మే 4న ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో, తమ అభ్యర్థులను కాపాడుకునేందుకు కాంగ్రెస్ అధిష్టానం అప్రమత్తమైంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను కొట్టిపారేస్తూ, అస్సాంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది తామేనని ధీమా వ్యక్తం చేస్తోంది. బీజేపీ వల నుంచి అభ్యర్థులను కాపాడేందుకు ట్రబుల్ షూటర్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్ సహా సీనియర్ నేతలను హుటాహుటిన రంగంలోకి దించింది.

**కాంగ్రెస్ క్యాంపులోకి బీజేపీ వల?**

ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీజేపీ తమ అభ్యర్థులను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నిస్తోందని డీకే శివకుమార్ ఆరోపించారు. శనివారం గౌహతిలో జరిగిన ఆరు పార్టీల ప్రతిపక్ష కూటమి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు మార్పు కోరుకున్నారని, తమ అభ్యర్థులను కాపాడుకోవడానికి తాము పూర్తి అప్రమత్తంగా ఉన్నామని స్పష్టం చేశారు. బీజేపీకి గెలుపుపై నమ్మకం ఉంటే తమ నేతలను ఎందుకు సంప్రదిస్తుందని ఆయన సూటిగా ప్రశ్నించారు.

**ఎగ్జిట్ పోల్స్ అబద్ధం.. 75 సీట్లు మావే!**

ఎన్డీఏ కూటమికి 88 నుంచి 100 స్థానాలు వస్తాయన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలను కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఎగ్జిట్ పోల్స్ కేవలం అధికారులపై, ప్రతిపక్షాలపై ఒత్తిడి తెచ్చేందుకేనని విమర్శించారు. ప్రతిపక్ష కూటమి కచ్చితంగా 70 నుంచి 75 స్థానాలు (మొత్తం 126 సీట్లలో) గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కౌంటింగ్ రోజున అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున, ఢిల్లీ, గౌహతిలలో ప్రత్యేక లీగల్ సెల్స్ ఏర్పాటు చేసినట్లు శివకుమార్ తెలిపారు.

**సీఎం రేసులో గౌరవ్ గొగోయ్?**

అస్సాం ఎన్నికల్లో మహిళా ఓటర్లు కీలక పాత్ర పోషించారని, రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని అస్సాం కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ తేల్చి చెప్పారు. మరోవైపు, రైజోర్ దళ్ చీఫ్ అఖిల్ గొగోయ్ మాట్లాడుతూ.. కూటమికి 70కి పైగా సీట్లు వస్తాయని, గౌరవ్ గొగోయ్ ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. ఎన్డీఏ గ్రాఫ్ పడిపోతోందని అస్సాం జాతీయ పరిషత్ అధ్యక్షుడు లూరిన్‌జ్యోతి గొగోయ్ సైతం వ్యాఖ్యానించారు.

# ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో కీలక మలుపు

-మొదటిపేజీ తరువాయి

రూ. 2,000 కోట్ల వరకు లెక్కల్లో చూపని నగదు సృష్టించినట్లు ఆదాయపన్ను శాఖ అనుమానిస్తోంది. ప్రతి మద్యం బ్రాండ్‌పై 15 నుంచి 20 శాతం వరకు కిక్‌బ్యాక్స్ వసూలు చేసినట్లు సమాచారం. కేవలం ఈ కమీషన్ల రూపంలోనే నెలకు ?70 నుంచి ?80 కోట్ల వరకు అక్రమ సొమ్ము చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి.

నిందితులు నగదు తరలింపు కోసం అత్యంత రహస్య పద్ధతులను పాటించినట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారణకు వచ్చాయి. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, నానక్రామ్‌గూడ వంటి విలాసవంతమైన ప్రాంతాలను కేంద్రాలుగా మార్చుకున్నారు. అక్రమ నగదును హవాలా మార్గాల్లో దుబాయ్ వంటి విదేశాలకు మళ్లించినట్లు ఆధారాలు లభిస్తున్నాయి. ముడి సరుకుల మోసం: బాటిళ్ళు, క్యాప్‌ల కొనుగోలులో మార్కెట్ ధర కంటే 3 నుండి 5 రెట్లు ఎక్కువ రేటు చూపించి, ఆ అదనపు మొత్తాన్ని బ్లాక్ మనీగా మార్చినట్లు దర్యాప్తులో తేలింది. డిజిటల్ ఆధారాలు దొరక్కుండా నిందితులు వూచీలు, అంతర్జాతీయ నంబర్లు, సిగ్నల్, వాట్సాప్ వంటి ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లను వాడారు. అయినప్పటికీ, కొరియర్ నెట్‌వర్క్, మధ్యవర్తుల ద్వారా జరిగిన నగదు కదలికలను ఐటీ అధికారులు గుర్తించారు.

నకిలీ ఇన్వాయిసులు సృష్టించిన డిస్టిల్లరీలు, ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెషనల్స్, మధ్యవర్తులకు ఐటీ శాఖ




ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. భారీగా ఎగవేసిన పన్నుతో పాటు పెనాల్టీలను వసూలు చేసేందుకు ఆదాయపు పన్ను శాఖ సిద్ధమవుతోంది. దీంతో ఈ స్కామ్‌లో మరిన్ని పెద్ద తలకాయల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉంది. మొత్తం మీద ఈ లిక్కర్ స్కామ్ నిందితులకు ఐటీ శాఖ నోటీసులు జారీ చేసి కీలక నిందితులపై పన్ను వసూళ్లకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది.

# దక్షిణాది పై జనసేన కన్ను...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక శక్తిగా ఎదిగి, అధికారంలో భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీ, ఇప్పుడు తెలుగ స్టేట్స్‌ను దాటి జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేస్తోంది. పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీ విస్తరణకు ఒక్కో అడుగు ముందుకు పడుతోంది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు, పార్టీ సెక్రటరీ రామ్ తాళ్లూరికి పార్టీ విస్తరణ బాధ్యతలు అప్పగించారు పవన్. ఇప్పటికే కేరళ, కర్ణాటకలో సమావేశాలు పెట్టారు. త్వరలో తమిళనాడులోనూ సమావేశం ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తున్నారట. అయితే ఆయా రాష్ట్రాల్లో జనసేన విస్తరణకు డిమాండ్ వస్తుందని అక్కడి ప్రజలు నాయకులు జనసేనను కోరుకుంటున్నారని చెబుతున్నారు. పక్క రాష్ట్రాల్లో పార్టీ విస్తరణ సన్నాహాలపై పార్టీ నేతల్లో సీరియస్ చర్చ జరుగుతుందట. రాజకీయంగా పార్టీకి మంచి భవిష్యత్ ఉన్న ఏపీలో సీరియస్ ఫోకస్ చేయకుండా పక్క రాష్ట్రాల్లో జనసేన సమావేశాలు ఎందుకనే చర్చ జరుగుతోందట.జనసేన పార్టీ ప్రస్తుతం ఏపీ ఎన్డీయే కూటమిలో భాగస్వామ్యంగా ఉంది. పార్టీ పెట్టి 12 ఏళ్లయినా..ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా పూర్తిస్థాయిలో నిర్మాణం జరగలేదు. గత ఎన్నికల్లో 21 అసెంబ్లీ సీట్లలో మాత్రమే పోటీ చేసి..ఆ 21 సీట్లలో గెలిచింది జనసేన. ఇంకా అసెంబ్లీ నియోజకవర్గాలు పెరిగితే..ఇక్కడే పార్టీ బలోపేతం కోసం ఎన్నో వ్యూహాలు రచించాల్సి ఉంది. పైగా ఇప్పుడు కూటమిలో ఉన్నా..ఎప్పుడో ఓసారి జనసేన సొంతంగా పోటీ చేసే పరిస్థితి రావొచ్చని..అప్పుడు అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేసేలా ప్రణాళికలు ఉండాలని కోరుకుంటున్నారు జనసేన కార్యకర్తలు.ఏపీలో ఉత్తరాంధ్ర టు రాయలసీమ వరకు అన్ని ప్రాంతాల్లో పార్టీ బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నారు. అయితే ఇప్పుడు సభ్యత్వ నమోదు కొనసాగుతున్నా..రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు పూర్తి కాలేదు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కమిటీలు అనుబంధ విభాగాలు అంటూ హడావిడి జరుగుతున్నా ఆచరణలో పెట్టడం లేదనేది ఆ పార్టీ నేతల్లో అంతర్గతంగా చర్చ జరుగుతోంది. అధికారంలో ఉన్నప్పుడే ఏపీలో పార్టీని పటిష్టం చేస్తే బాగుంటుందని



సీనియర్లు సూచిస్తున్నారట. కానీ పార్టీ అధిష్టానం మాత్రం ఏపీని కాదని..కేరళ, కర్ణాటక, తమిళనాడులో విస్తరించేలా సమావేశాలు పెట్టడం ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. అధిష్టానం పెద్దలు మాత్రం ఈ విస్తరణ వెనుక వ్యూహం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారట. ఏపీలో అయినా..ఏ స్టేట్‌లో అయినా కింగ్ మేకర్‌గా ఉండాలన్నదే ప్లాన్‌గా చర్చించుకుంటున్నారు జనసేన లీడర్లు.పవన్ కల్యాణ్ తన బాల్యం, విద్యాభ్యాసం, సినిమాల్లోకి రాకముందు ఎక్కువ కాలం చెన్నైలోనే గడిపారు. దీంతో ఆయనకు అక్కడి సామాజిక, రాజకీయ పరిస్థితులపై పూర్తి అవగాహన ఉందని చెబుతున్నారు. తమిళ సినీ పరిశ్రమతో పాటు రాజకీయ ప్రముఖులతో పవన్‌కు ఉన్న వ్యక్తిగత సంబంధాలను పార్టీ బలోపేతానికి వాడుకోవాలని జనసేన భావిస్తోందట.. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పవన్‌కు అభిమాన గణం ఉంది. ఈ క్రేజ్‌ను ఓటు బ్యాంకుగా మలిచే వ్యూహంతో పార్టీ ముందుకు వెళ్తోందట.జనసేన విస్తరణ మాస్టర్ ప్లాన్ కేవలం ఒకట్రెండు రాష్ట్రాలకే పరిమితం కాదని అంటున్నాయి పార్టీ వర్గాలు. ఇప్పటికే కేరళలో యూనిట్ పనులు ప్రారంభం కాగా, త్వరలో తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల్లో కూడా పార్టీ యాక్టివిటీ స్టార్ట్ చేయనున్నారట. సౌత్‌లో పట్టు సాధించిన తర్వాత, ఉత్తరాది రాష్ట్రాలపై కూడా దృష్టి పెట్టబోతున్నారట. జనసేనను జాతీయ పార్టీగా మార్చడమే పవన్ కల్యాణ్ లక్ష్యంగా చెప్పుకుంటున్నారు. ఏపీలో కూటమిలో భాగస్వామిగా ఉంటూనే..మరోవైపు జాతీయ స్థాయిలో పార్టీని విస్తరించాలనేది వ్యూహం అంటున్నారు

# ఏసీబీ కోర్టులో కల్తీ నెయ్యి విచారణ షురూ

**నెల్లూరు :** కల్తీ నెయ్యి ఎపిసోడ్. స్పెషల్ సిట్ రిపోర్ట్ ఎప్పుడో వచ్చింది. అప్పుడే జరగాల్సినంత దానికంటే ఎక్కువే రచ్చ జరిగింది. వైసీపీ వర్సెస్ కూటమి..సోషల్ మీడియా ఫైట్..డైలాగ్ వార్ నెక్స్ట్ లెవల్ హీట్‌ను క్రియేట్ చేసింది. అంతటితో ఇష్యూకు ఫుల్ స్టాప్ పడ్డట్లే అనుకుంటుండగా.. ఏకసభ్య కమిషన్ అంటూ ఏపీ సర్కార్ ట్విస్ట్ ఇచ్చింది. విచారణను పూర్తి చేసిన కమిషన్ ఒకటి రెండ్రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు రెడీ అవుతుంది. ఇంతలోనే నెల్లూరు ఏసీబీ కోర్టు పిక్చర్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. కల్తీ నెయ్యి ఇష్యూలో ఏసీబీ కోర్టు ఏం తేల్చనుంది?ఏడాదిగా కల్తీ నెయ్యి ఇష్యూ కంటిన్యూ అవుతూనే ఉంది. అప్పుడప్పుడు చల్లబడ్డట్లు..అంతా అయిపోయినట్లు కనిపిస్తూ..మళ్లీ కొత్త ట్విస్ట్‌తో తెరమీదకు వస్తోంది తిరుమల లడ్డూ ఎపిసోడ్. ఇప్పుడు మరోసారి నెల్లూరు ఏసీబీ కోర్టు విచారణ..ఏకసభ్య కమిషన్ రిపోర్ట్ అంటూ చర్చకు దారితీసింది. సుప్రీంకోర్టు వేసిన స్పెషల్ సిట్ దర్యాప్తు పూర్తి చేసి..రిపోర్ట్‌ను కూడా ఇచ్చేసింది. ఆ రిపోర్ట్‌పైనే ఐదారు నెలల కింద పొలిటికల్ ఫైట్ హీట్ వేవ్‌ను తలపించింది. ఏకంగా దాడులకు వరకు వెళ్లింది. సరిగ్గా అదే టైమ్‌లో అసలు వాస్తవాలేంటో తేల్చేందుకు కూటమి సర్కార్ ఏకసభ్య కమిషన్‌ను వేసింది. ఇప్పుడా కమిషన్ కూడా రిపోర్ట్ రెడీ చేసి..సర్కార్‌కు అందజేసేందుకు రెడీ అవుతోంది.ఇదిలా ఉండగా..లేటెస్ట్‌గా నెల్లూరు ఏసీబీ కోర్టు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. సిట్ వేసిన రెండు చార్జిషీట్లను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం..కేసు విచారణకు రెడీ అయింది. స్పెషల్ సిట్ ఫస్ట్ చార్జిషీట్‌లో 15 మంది, రెండో దాంట్లో 21 మందిని ..మొత్తం 36 మందిని సిట్ నిందితులుగా చేర్చింది. ఈ 36 మందిని నెల్లూరు ఏసీబీ కోర్టు విచారణకు పిలువనుంది.తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి వాడే నెయ్యి కోసం..కొందరు కావాలనే కక్కుర్తి పడి కల్తీ



నెయ్యికు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారనే అలిగేషన్స్ ఉన్నాయి. అందిన కాడిక దోచుకునేందుకు..నెయ్యి క్వాలిటీ లేకపోయినా..క్వాలిటీ ఉన్నట్లు సర్టిఫికేట్ ఇచ్చి కల్తీ నెయ్యి సరఫరాకు గేట్లు తెరిచారన్న ఆరోపణలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే స్పెషల్ సిట్ పలు అంశాలను తాము దాఖలు చేసిన ఛార్జిషీట్లలో మెన్షన్ చేసింది. వాటి ఆధారంగా నెల్లూరు ఏసీబీ కోర్టు 36మంది నిందితులను విచారించేందుకు రెడీ అయింది.నెయ్యి కాంట్రాక్టు పొందిన కాంట్రాక్టర్లు, కొన్ని ప్రైవేటు డెయిరీలు, కొంతమంది టీటీడీ ఉద్యోగులు.. కాసులకు ఆశపడి.. కుట్రపూరితంగా కల్తీ నెయ్యి సప్లై చేశారనేది సిట్ మెయిన్ అలిగేషన్. ఈ క్రమలోనే మొత్తం 36 మందిని నిందితులుగా చేరుస్తూ రెండు చార్జిషీట్లు వేసింది. గతేడాది సెప్టెంబర్‌లోనే నెల్లూరు ఏసీబీ కోర్టులో సిట్ రెండో ఛార్జిషీట్ వేసినా..అత్యంత సున్నితమైన కేసు కావడంతో ఛార్జిషీట్లను ఇన్ డిటేయిల్డ్‌గా స్టడీ చేయడం కోసం కోర్టు దాదాపు 9 నెలల సమయం తీసుకుంది. ఎట్టకేలకు సిట్ అలిగేషన్స్‌ను పరిగణనలోకి తీసుకున్న కోర్టు..త్వరలోనే నిందితులను విచారణకు పిలువనుంది.మరోవైపు తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదంలో ఏపీ ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ విచారణను పూర్తి చేసింది. ఈ వ్యవహారంలో కీలక ఆధారాలు సేకరించిన కమిషన్, ఈ నెల 30న ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. ఫిబ్రవరి 20న ఏర్పాటైన ఈ ఏకసభ్య కమిషన్ తిరుమలలో పలుసార్లు పర్యటించింది. నెయ్యి కొనుగోలు విధానం, టెండర్ల ప్రక్రియ, నెయ్యి నాణ్యతను పరిశీలించింది. నెయ్యి సరఫరాలో జరిగిన లోపాలు, కల్తీకి కారణాలపై సమగ్రంగా దర్యాప్తు చేపట్టింది. ఈ విచారణలో భాగంగా ఎక్స్‌పర్ట్స్ కమిటీ సభ్యుడు విజయ్ భాస్కర్ వాంగ్మూలాన్ని కమిషన్ నమోదు చేసిందినెయ్యి సేకరణలో నిబంధనలు, ఉల్లంఘనలు అన్నింటిపై డిటేయిల్స్ సేకరించింది. దర్యాప్తులో తేలిన అంశాలను నివేదిక రూపంలో ఈ నెల 30న స్టేట్ గవర్నమెంట్ అందజేయనుంది. ఈ రిపోర్ట్ ఆధారంగా ప్రభుత్వం బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందోనన్నది ఉత్కంఠ రేపుతోంది. ఇదే టైమ్‌లో నెల్లూరు ఏసీబీ కోర్టు సిట్ నిందితులుగా చెప్పబడిన వారిని విచారించనుండటంతో కల్తీ నెయ్యి ఎపిసోడ్ మళ్లీ సరికొత్త అప్డేట్స్‌తో వార్తల్లో నిలిచే అవకాశం ఉంది.

## ఇక జనాభా నియంత్రణ కాదు నిర్వహణ

-మొదటిపేజీ తరువాయి

పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ అమలుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం రూ.782.25 కోట్ల నిధులతో ప్రణాళికలను పట్టాలెక్కించనుంది.

**అట్టడుగు స్థానంలో విశాఖ జిల్లా**

మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) 2.1 ఉండాలి. కానీ, రాష్ట్రంలో అది 1.5కి పడిపోయింది. టీఎఫ్ఆర్‌లో మొదటి స్థానంలో కర్నూలు జిల్లా (1.89) ఉంటే, అట్టడుగు స్థానంలో విశాఖ జిల్లా (1.32) ఉంది. వృద్ధుల సంఖ్య పెరగడంతో పాటు మధ్య వయసు వారి సంఖ్య పెరుగుతూ సమాజం వృద్ధాప్య దశలోకి వెళ్తోంది. ప్రస్తుతం మధ్యస్థ వయసు 32.5 ఏళ్లు. 60 ఏళ్లు పైపడిన వృద్ధ జనాభా 2036 నాటికి 19% అవుతుందని అంచనా. రాష్ట్రంలో మహిళల ఉపాధి భాగస్వామ్యం 31% మాత్రమే. దీంతో జీఎస్‌డీపీ నష్టం 15% వరకు ఉంటుందని అంచనా.

**నియంత్రణకు స్వస్తి**

జనాభా నియంత్రణ విధానాలకు స్వస్తి పలికి, జనాభా సంరక్షణ దిశగా దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పీ4 మోడల్‌లో హక్కుల ఆధారిత విధానం తెచ్చి, కుటుంబాల హక్కులను గౌరవిస్తూ సమగ్ర జనాభా సంక్షేమాన్ని ప్రోత్సహించనుంది. పిల్లల పెంపకానికి ఎక్కువ ఖర్చవుతుందని భావించే 53.7% ప్రజల సమస్యలను తగ్గించడంపై దృష్టి సారించనుంది.

**సంక్షేమం, అభివృద్ధి ప్రణాళికలివీ :**

మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) 2.1కి పెంచడం లక్ష్యం ఏటా 50 వేల జంటలకు ఉచితంగా ఐవీఎఫ్ సౌకర్యం కల్పిస్తారు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలకు ప్రాధాన్యం తగ్గిస్తారు అందరికీ 100% డిజిటల్ ఆరోగ్య సేవలు చేరువ చేస్తారు ఈ ఏడాది జూన్ నాటికి 5.2 కోట్ల మందిని ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) పరిధిలోకి తేనున్నారు మహిళా కార్మికశక్తి భాగస్వామ్యాన్ని 25% పెంచేందుకు కృషి చేస్తారు శిశు సంరక్షణ కేంద్రాల ఏర్పాటు, 12 నెలల పాటు తల్లిదండ్రుల ప్రసూతి సెలవుల పైలట్ ప్రాజెక్టు అమలు, వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్ల నిర్మాణం చేపడతారు అన్ని జిల్లాల్లో వృద్ధుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తారు ఇతరులపై ఆధారపడే వారి నిష్పత్తి పెరగకుండా చూస్తారు జీవితకాల నైపుణ్యం లక్ష్యంగా 80% ఉద్యోగ నియామక రేటు సాధించడంపై దృష్టి పెడతారు స్టేట్ స్కిల్ అబ్జర్వేటరీ ద్వారా ఏటా 10 వేల మంది సంరక్షణ రంగ (కేర్ ఎకానమీ) కార్మికులకు శిక్షణ కల్పిస్తారు. సీఎం చంద్రబాబు ప్రత్యక్ష పర్యవేక్షణ : పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రాజెక్టు పనితీరును ప్రత్యక్ష పర్యవేక్షణ చేయడంతో పాటు జిల్లాల పర్యటనలకూ సిద్ధమవుతున్నారు. ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు ప్రతి నాలుగో శనివారం ఆరోగ్యాంధ్ర గ్రామసభలు నిర్వహిస్తారు. ఎంపిక చేసిన చోట సీఎం పాల్గొంటారు. అలాగే వ్యూహాత్మక పర్యవేక్షణకు సీఎం అధ్యక్షతన అత్యున్నత స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేస్తారు. కీలక శాఖలతో సమన్వయం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జనాభా స్థిరీకరణ టాస్క్‌ఫోర్స్ పని చేస్తుంది. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో సమన్వయానికి వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ఆరోగ్యాంధ్ర జనాభా నిర్వహణ మిషన్ కార్యకలాపాలు చేపడుతుంది. ఐటీ శాఖ పరిధిలో డేటా విశ్లేషణ, డ్యాష్ బోర్డు నిర్వహణ, విధానపరమైన సూచనల రూపకల్పన ఉంటాయి. కలెక్టర్లు ప్రతినెలా జిల్లా స్థాయిలో, తహసీల్దార్లు ప్రతివారం మండల స్థాయిలో సమన్వయ కమిటీ సమావేశాలతో ప్రాజెక్టు సమర్థ అమలుకు చర్యలు తీసుకుంటారు. కీలక శాఖల పర్యవేక్షణలో లక్ష్యాలు చేరుకునేలా ప్రణాళిక అమలు చేస్తారు. పనితీరు ఆధారంగా సచివాలయాలకు ప్రోత్సాహకాలు, ఆరోగ్యాంధ్ర పురస్కారాలు అందజేస్తారు.

## ఒకవైపు ఎండలు, మరోవైపు వానలు

-మొదటిపేజీ తరువాయి

నిర్వహణ శాఖ అధికారులు వెల్లడించారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మీదుగా కొమోరియన్ ప్రాంతం వరకు విస్తరించిన ద్రోణి ప్రభావంతో సోమవారం అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, పోలవరం, విశాఖ, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. వర్షాలు కురిసే సమయంలో పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపర్లు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరికలు జారీ చేశారు. ఇవాళ ముమ్మిడివరంలో అత్యధికంగా 72.7 మిల్లీమీటర్లు, కాట్రేనికోనలో 57.7 మిల్లీమీటర్ల వర్షపాతాలు నమోదయ్యాయి.

**పిడుగుపాటు హెచ్చరికలు**

అలాగే రాష్ట్రంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ పిడుగుపాటు హెచ్చరికలు జారీచేసింది. వచ్చే 3 గంటల్లో పల్నాడు, ప్రకాశం, తిరుపతి, నెల్లూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని తెలిపింది. అదేవిధంగా ఆయా జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మరోవైపు ఎండలు, వడగాలులతో అల్లాడుతున్న వేళ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నేడు ఉన్నట్లుండి జోరువానలు కురిశాయి. గాలులతో కూడిన వర్షాలు కురవడంతో, కాసేపు వేడి దూరమైంది. భానుడి భగభగల నుంచి వర్షం చల్లదనంతో ప్రజలకు ఉపశమనం లభించింది.

**పలు జిల్లాల్లో భారీ వర్షం :** కాకినాడ జిల్లాలో భారీ వర్షం కురిసింది. నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో జోరు వాన పడింది. కాకినాడలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కొన్నిచోట్ల రోడ్లపైకి నీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సామర్లకోట భీమేశ్వరస్వామి ఆలయం సమీపంలో ధాన్యంపై పట్టాలు కప్పుతుండగా పిడుగుపడి కౌలు రైతు మృతిచెందారు.

**తడిచిన కళ్లాల్లో ఉన్న ధాన్యం :** కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు, కొత్తపేట మండలాల్లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. కళ్లాల్లో ఉన్న ధాన్యం తడిచి ముద్దయింది. అమలాపురం సహా పలు ప్రాంతాల్లో ఉదయం నుంచి వర్షం కుండపోతగా కురిసింది. కళ్లాల్లోని ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు తీవ్రంగా శ్రమించారు. తిరుపతిలో ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఎండ తీవ్రత, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న నగరవాసులకు ఈ వర్షం ఎంతో ఉపశమనానిచ్చింది.

## ఏపీలో అరాచకం సృష్టించేందుకు వైకాపా యత్నం




-మొదటిపేజీ తరువాయి

భూమిపూజ చేశారు. అనంతరం మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ వైకాపాపై విమర్శలు గుప్పించారు.

“రాష్ట్రంలో గొడ్డలి పార్టీగా పేరు పొందిన వైకాపా.. రాజకీయ లబ్ధి కోసం అరాచకాలు సృష్టించాలని చూస్తోంది. ఆ పార్టీ రాష్ట్రంలో క్రెడిట్ చోరీ అనే కొత్త నినాదాన్ని ఎత్తుకొని ప్రజలను మభ్యపెడుతోంది. వైకాపా క్రెడిట్ 11 సీట్లు అయితే.. కూటమి ప్రభుత్వ క్రెడిట్ 164 సీట్లు. కడప స్టీల్ ప్లాంట్ పనులను గత ప్రభుత్వం గాలికొదిలేస్తే.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పనులు చేపట్టి 2028 నాటికి ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టింది. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్తుంటే.. వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా.. ప్రైవేట్ రంగంలోనూ వారికి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది” అని తెలిపారు.

# వజ్రప్రహార్ ఆపరేషన్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు





**--కార్డెన్ సెర్చ్‌లో 8 వాహనాలు స్వాధీనం**

**--నేరాలపై ఉక్కుపాదం**

**కాకినాడ జిల్లా మే 03(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** జిల్లాలో నేరాల నియంత్రణే లక్ష్యంగా 'వజ్రప్రహార్' ఆపరేషన్‌లో భాగంగా కాకినాడ జిల్లా పోలీసులు విస్తృత స్థాయి కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఎస్పీ జి బింధు మాధవ్ ఆదేశాల మేరకు ఎఎస్పీ పాటిల్ దేవ్ రాజ్ మనీష్ పర్యవేక్షణలో గొల్లప్రోలు,సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిల్లో ఆదివారం తెల్లవారు జామున నుంచి ఈ తనిఖీలు చేపట్టారు.పిఠాపురం సీఐ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాటిపర్తి ప్రాంతంలో 38 ద్విచక్ర వాహనాలను తనిఖీ చేయగా,పత్రాలు లేని 4 వాహనాలను స్వాధీనం చేసుకుని గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అదేవిధంగా పోర్ట్ సీఐ పి సునీల్ కుమార్, సర్పవరం ఎస్సై ఎన్ లక్ష్మణస్వామి బృందం కొండేలుపేటలో 15 వాహనాలను తనిఖీ చేసి 4 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుంది.వాహనదారులు సరైన పత్రాలు సమర్పించి వాహనాలను తిరిగి పొందవచ్చని పోలీసులు తెలిపారు.తనిఖీల్లో భాగంగా సారా కేసుల్లో పాత నేరస్తులను గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించారు.అనుమానాస్పద వ్యక్తుల గుర్తింపు,అక్రమ చొరబాట్ల నియంత్రణ,అసాంఘిక కార్యకలాపాల అరికట్టడం లక్ష్యంగా ఈ ఆపరేషన్ కొనసాగింది.అదేవిధంగా మైనర్ డ్రైవింగ్,హెల్మెట్ వినియోగం,మహిళల భద్రత, పోక్సో చట్టం,బాల్య వివాహాల దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు ఎస్సై బి రామకృష్ణ,పిఠాపురం టౌన్ ఎస్సై వి మణికుమార్,పిఠాపురం రూరల్ ఎస్సై షేక్ జానీ భాషా,యు కొత్తపల్లి ఎస్సై జి వెంకటేష్,పిఠాపురం టౌన్ అడిషనల్ ఎస్సై డి.లోకేష్,సర్పవరం ఎస్సై ఎన్. లక్ష్మణస్వామి మరియు పిఠాపురం సర్కిల్ సిబ్బంది, కాకినాడ 2 టౌన్,సర్పవరం,పోర్ట్ పోలీస్ స్టేషన్ల సిబ్బంది,స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# అడవుల నుంచి జనజీవన స్రవంతిలోకి మావోయిస్టు దేవా

## పాత సిద్ధాంతాలపై విరక్తి

## ప్రశాంత జీవితం కోసం లొంగుబాటు

## ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఎదుట ఆయుధాలకు వీడ్కోలు

**ఎటపాక, మే 03 (ప్రజాజ్యోతి):** మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి ప్రశాంత జీవితం గడపాలనే సంకల్పంతో కొవ్వాసి దేవా అనే మావోయిస్టు సభ్యుడు ఆదివారం పోలీసుల ఎదుట లొంగిపోయాడు. పోలవరం జిల్లా ఎటపాకలోని అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఆపరేషన్స్) కార్యాలయంలో ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా, ఐపీఎస్ ఎదుట ఆయన లొంగుబాటు అయ్యారు. వివరాల్లోకి వెళ్తే... ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఊసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భూసాపూర్ గ్రామానికి చెందిన కొవ్వాసి దేవా (30) కొంతకాలంగా సీపీఐ (మావోయిస్టు) పార్టీలో సభ్యుడిగా కొనసాగుతున్నాడు. పార్టీలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ఆదివారం పోలీసులను ఆశ్రయించి లొంగిపోయాడు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం మావోయిస్టు పార్టీ పాతబడిన సిద్ధాంతాల పట్ల విరక్తి చెందడం, పార్టీలోని అగ్రనేతలు ముఖ్యంగా గిరిజనేతర నాయకుల నుంచి ఎదురైన వివక్ష, గిరిజన యువకుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని పార్టీలో చేర్చుకుని వ్యక్తిగత పనులకు ఉపయోగించడం పట్ల అసహనం వంటి అంశాలు అతని నిర్ణయానికి కారణమయ్యాయి. అదేవిధంగా ప్రజల్లో మావోయిస్టు పార్టీపై ఆదరణ తగ్గడం, పోలీసు గస్తీ పెరగడంతో ప్రాణభయం కలగడం, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితుడై సాధారణ జీవితం గడపాలనే సంకల్పంతో లొంగిపోయినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా మాట్లాడుతూ లొంగిపోయిన కొవ్వాసి దేవాకు ప్రభుత్వ పునరావాస పథకం కింద అందాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అడవుల్లో ఉండి ఆరోగ్యం పాడుచేసుకోవద్దని, హింసా మార్గాన్ని వీడి బయటకు వచ్చే వారికి పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని పేర్కొన్నారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలనుకుంటే నేరుగా లేదా బంధుమిత్రుల ద్వారా సమీప పోలీస్ స్టేషన్లు లేదా ఉన్నతాధికారులను సంప్రదించవచ్చని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చింతూరు ఏఎస్పీ బి. హేమంత్, ఐపీఎస్, ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. కన్నపరాజు, ఎటపాక ఎస్సై జి. అప్పలరాజు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# గౌరీదేవిపేటలో పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం





**జిపిఎల్ కంపెనీ నిర్ణయంపై రైతుల హర్షాతిరేకాలు**

**కేంద్రాన్ని పరిశీలించిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**

**ఎటపాక, మే 03 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని పొగాకు రైతుల కష్టాలను గుర్తించి, వారి ముంగిటకే కొనుగోలు కేంద్రాన్ని తీసుకొచ్చిన జిపిఎల్ కంపెనీ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది..గౌరీదేవిపేట, గన్నవరం, నందిగామ గ్రామాల రైతుల సౌకర్యార్థం గౌరీదేవిపేట గ్రామంలో ఆదివారం జిపిఎల్ పొగాకు కంపెనీ వారు నూతన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నేతల కృషితో తీరిన ఇబ్బందులు గత కొద్దిరోజులుగా ఎటపాక మండల పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్ జిపిఎల్ కంపెనీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజాప్రతినిధుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కంపెనీ ప్రతినిధులు, ఇచ్చిన మాట ప్రకారం గౌరీదేవిపేటలో ప్లాట్‌ఫారమ్ ఏర్పాటు చేసి కొనుగోళ్లు చేపట్టారు. రైతులకు తప్పిన రవాణా భారం ఈ సందర్భంగా స్థానిక రైతులు మాట్లాడుతూ.. "గతంలో పొగాకు విక్రయించాలంటే సుమారు 80 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వచ్చేది. దీనివల్ల రవాణా ఖర్చులు పెరిగి సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోయేవారు. ఇప్పుడు మా గ్రామంలోనే కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల ఆ ఖర్చులు తగ్గి, ఎంతో మేలు చేకూరింది" అని ఆనందం వ్యక్తం చేశారు. కేంద్రాన్ని పరిశీలించిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ.. రైతుల పక్షాన నిలిచి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన జిపిఎల్ కంపెనీకి తెలుగుదేశం పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను కాపాడండి.. జర్నలిస్టులపై దాడులు అరికట్టండి

: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ




**గుంతకల్లు మే 3 (ప్రజా జ్యోతి):** పత్రికా స్వేచ్ఛను కాపాడండి.. జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాల యం వద్దనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ కేఎల్ స్వామిదాస్ మాదిగ ఆధ్వర్యంలో విలేకరులపై దాడులు ఖండిస్తూ నిరసన తెలిపారు. స్వామిదాస్ మాదిగ మాట్లాడుతూ అనంతపురంలో మనం విలేకరి, దళిత లక్ష్మీనారాయ ణపై భౌతికంగా దాడులకు పాల్పడడం ఖండిస్తున్నాం. అనంతపురం జిల్లా నందు మనం జర్నలిస్టు అయిన దళిత లక్ష్మీనారాయణపై శ్రీ గీతం జూనియర్ కళాశాల కరస్పాండెంట్ చేసిన దాడిని, బెదిరింపులను, దౌర్జన్యమును ఖండిస్తున్నాం.. పత్రికా స్వేచ్ఛ ను హరిస్తూ జర్నలిస్టులకు రక్షణ లేకుండా భౌతిక దాడుల కు దిగడం , ప్రజాస్వామ్యంలో అత్యంత హేయమైన చర్య, ప్రజాస్వామ్యంలో లీగల్ గా చట్టపరంగా ఎదుర్కోవాలి తప్ప పత్రిక జర్నలిస్టు దళిత లక్ష్మీనారాయణపై భౌతికంగా దాడులు చేయడం బెదిరిం చడం అత్యంత హేయమైన చర్యగా భావిస్తున్నాం.. రాష్ట్రంలో జర్నలిస్టుల పైన జరుగుతున్న దాడులను తక్షణమే ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని విలేకరుల కుటుంబాలకు చట్టపరంగా న్యాయ పరంగా అండగా నిలవాలని కోరుతున్నాం.. ఇలాంటి దాడులు భవిష్య త్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసు కొని దాడి జరిగిన విలేకరి కుటుంబానికి న్యాయపరంగా చట్టం పరంగా ప్రభుత్వం అండగా ఉండాలని ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మార్పీఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రాంబాబు మాదిగ, సహాయ కార్యదర్శి మద్దికేర నాగార్జున మాదిగ, సీనియర్ నాయకులు ఛాయాపురం సురేష్ మాదిగ, మల్లికార్జున పల్లి మల్లికార్జున మాదిగ తదితరులు నిరసన పాల్గొన్నారు.

# అయ్యవారిపల్లి వి.వెంకటనారాయణ రెడ్డి పార్థివా దేహానికి నివాళులు అర్పించిన వైస్సార్సీపీ యువ నేత సిబి. మంజునాథ్ రెడ్డి



**గుంతకల్లు మే 3 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని అయ్యవారి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ వి.శివరామిరెడ్డి తండ్రీ రేషన్ డీలర్ వి.వెంకటనారాయణ రెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ గుంతకల్లు నియోజకవర్గం యువ నేత సిబి.మంజునాథ్ రెడ్డి ఆదివారం అయ్యవారి పల్లి గ్రామంలో వారి నివాసంకు వెళ్లి వి.వెంకట నారాయణ రెడ్డి పార్థివా దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించటం జరిగింది. వారితో పాటు వైస్సార్సీపీ రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షులు బాబు రావు యాదవ్,సీనియర్ నాయకులు కసాపురం సోమిరెడ్డి, అయ్యవారిపల్లి గ్రామం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు.

# ప్రజాజ్యోతిన్యూస్. సాలూరు

సాలూరు టౌన్ పోలీస్ స్టేషన్



**ఈ రోజు సాలూరు** కాంప్లెక్స్ జంక్షన్ వద్ద హెల్మెట్ ధరించే ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన వారిపై కేసులు నమోదు చేసి, గరిష్టంగా రూ.1,035/- వరకు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. హెల్మెట్ ధరించిన వారిని ప్రోత్సహిస్తూ కూల్ డ్రింక్స్ అందజేశారు. జనవరి 2026 నుండి ఇప్పటివరకు 23 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా, వారికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించబడింది మరియు కొంతమందిని జైలుకు పంపించడమైంది . ఇప్పటి వరకు పట్టణ పరిధి లో 65 ఓపెన్ డ్రింకింగ్, 13 ఓవర్ లోడ్, 250 టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేయ బడ్డాయి. ట్రాఫిక్ నిబం ధనలు తప్పనిసరిగా పాటించా లని సాలూరు టౌన్ పోలీసులు సూచించారు.

# దేవాలయాల్లో కెమెరాలు అమర్చుకోండి

**దొంగతనాలను అరి కట్టండి**

**చింతూరు సీఐ గోపాలకృష్ణ**



**చింతూరు మే 3 ప్రజాజ్యోతి** దేవాలయాల్లో సీసీ కెమెరాలు అమర్చుకొని దొంగతనాలను అరికట్టాలని దేవాలయాల కమిటీలను చింతూరు సిఐ గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల దేవాలయాల్లో దేవుళ్ళ నగలు దోచుకోవటం, కానుకల డిబ్బిలను పగలగొట్టి దోచుకు వెళ్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, ఏ ఎస్ పి హేమంత్ ఆదేశాల మేరకు చింతూరు పోలీస్ సర్కిల్లో ఉన్న దేవాలయాల్లో దేవుళ్ళ విగ్ర హాలపై ఉన్న నగలను దేవస్థానాల కమిటీలు తీసివేసి భద్రపరచుకోవాలని, అలాగే హుండీలోని డబ్బును ఎప్పటి కప్పుడు లెక్కించుకోని బ్యాంకుల్లో జమ చేసుకోవాలని చింతూరు సిఐ తెలిపారు. , దేవాలయాల పరిసర ప్రాంతాల్లో అనుమానిత, ఆపరిచిత వ్యక్తులు ఎవరైనా తిరుగు తుంటే వెంటనే తమకు తెలియజేయాలనికోరారు. దేవాలయ కమిటీవారు చొరవ తీసు కొని దొంగతనాలను అరికట్టడానికి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# మేము ఎక్కడ అవినీతికి పాల్పడిలేదు: సర్పంచ్లు

**మా పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించారు న్యాయస్థానంపై మాకు నమ్మకం ఉంది అందుకే మాకు త్వరగా బయల్ మంజూరు చేసి న్యాయం జరిగింది .....**

**గుంతకల్లు మే 3 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలం లోని 5 గ్రామాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు సర్పంచులు పై అక్రమ కేసు నుండి బెయిల్ పై వచ్చిన సర్పంచులు ఆదివారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ క్యాంపు కార్యాలయం లో గుంతకల్లు మండలం లోని ఐదు గ్రామాలు నెలగొండ , చింతలాంపల్లి, నల్లదాసర పల్లి, పాతకొత్త చెరువు, ఇమాంపురంగ్రామాల సర్పంచ్ల పై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించిన విషయం అందరికీ తెలిసిందే న్యాయస్థానంపై నమ్మకంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించగా త్వరగా బెయిల్ మంజూరు చేసింది బెయిల్ పై వచ్చినవారు పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారికి జరిగిన అన్యాయాన్ని తెలియజేస్తూ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాకు పంచాయతీ లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకపోగా అనేక సార్లు ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మాకు బిల్లులు మంజూరు చేయిం చండి అని తెలియజేసినా కూడా రాజకీయ ఒత్తులు తో ఏ ఒక్క అధికారి కూడా మాకు బిల్లులు చెల్లించకపోగా మమ్ముల ను చాలా ఇబ్బందులకు గురి చేసిన విషయాన్ని వారు తెలియజేశారు. గ్రామంలో అత్యవసరమైన నీటి సమస్య, లైటింగ్ సమస్య, డ్రైనేజ్ సమస్య, రోడ్ల సమస్య లపై ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తూ లక్షలాది రూపా యలు ఖర్చు చేశామని ఇదే విష యాన్ని ఉన్నంత అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన కూడా ఏ ఒక్క అధికారి కూడా స్పందించలే దని దిక్కుతోచిన స్థితిలో మాకు పనిచేసిన వారి నుండి బిల్లులు చెల్లించండి అని తీవ్ర మైన ఒత్తిడి రావడంతో చెక్కుల ద్వారా మాకు (సర్పంచ్ ) ఉన్న చెక్ పవర్ ని ఉపయోగించి బిల్లులు మంజూరు చేశామని అంతే గాని ఎక్కడ కూడా మేము అవినీతికి అక్రమాలకు పాలపడలేదని వారు తెలియజేశారు. మాకు వచ్చిన ఆరోపణలపై న్యాయ స్థానంలో నివేదికలు సమర్పిం చి కోర్టు ద్వారా మాపై అక్రమ కేసులు పెట్టిన అధికారులకు బుద్ధి చెబుతామని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నెలగొండ గ్రామం మాజీ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ, చింతలంపల్లి మాజీ సర్పంచ్ పద్మావతి, నల్ల దాసులపల్లి సర్పంచ్ ఎర్రలింగమ్మ, పాత కొత్త చెరువు మాజీ సర్పంచ్ మల్లికార్జున, ఈమాంపురం సర్పంచ్ రంగన్న పాల్గొన్నారు.



# మహిళా సాధికారతపై అవగాహన సదస్సు









**ఏపీఆర్ స్కూల్‌లో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహణ**

**మహిళల భద్రత, హక్కులపై విస్తృత అవగాహన కార్యక్రమం**

**మైలవరంలో 'క్రైమ్ అగెనెస్ట్ ఉమెన్'పై చైతన్య సదస్సు**

**మే 3 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం, మే 3: ఈదినం (03.05.2026) ఉదయం 11.00 గంటల నుండి మైలవరం మండలంలోని ఏపీ రెసిడెన్షియల్ స్కూల్‌లో (మహిళా సాధికార సమావేశం) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు సీడీపీవో జయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐసీడీఎస్ సమన్వయకర్త మహేశ్ స్పెషల్ ఇన్విటీగా, అడ్వకేట్ సుబ్బారావు స్పెషల్ ఈవెంట్‌గా హాజరయ్యారు. అదనంగా ఏపీఆర్ స్కూల్ తెలుగు పండిట్ మాధవి, జమ్మలమడుగు రూరల్ సర్కిల్ సీఐ భాస్కర్ రెడ్డి, మైలవరం ఎస్‌ఐ శ్యామసుందర్ రెడ్డి పాల్గొన్నారు. వెలుగు, ఐసీడీఎస్, డ్వాక్ర, అంగన్వాడి సిబ్బంది, ప్రజాప్రతినిధులు సహా మొత్తం 98 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మైలవరం, తలమంచిపట్నం పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది మరియు సంబంధిత జీఎంఎస్‌కెలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలు, మహిళల హక్కులు, సమస్యలు, సవాళ్లపై చర్చించారు. స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై వివరణ ఇచ్చారు. అలాగే మహిళల భాగస్వామ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించే దిశగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమం మహిళల్లో చైతన్యం పెంచి, వారి సాధికారతకు దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

# వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా కమిటీల పునర్నిర్మాణం

**ఘనంగా మండల, గ్రామ స్థాయి కోర్ కమిటీ సమావేశం**

**10 రోజుల్లోగా అనుబంధ కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలి: పరిశీలకులు గుల్లా ఏడుకొండలు**

**కార్యకర్తలతో నేరుగా జగనన్న టెలికాన్ఫరెన్స్: మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి**






**ఎటపాక, మే 03 (ప్రజాజ్యోతి):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ అధిష్టానం కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి నివాసం వద్ద వైఎస్సార్‌సీపీ గ్రామ మరియు మండల స్థాయి కోర్ కమిటీ సమావేశం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. రంపచోడవరం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు గుల్లా ఏడుకొండలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గుల్లా ఏడుకొండలు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాబోయే 7 నుండి 10 రోజుల్లో అన్ని రకాల అనుబంధ కమిటీల నియామకాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పంచాయతీ నుంచి గ్రామ కమిటీతో పాటు సోషల్ మీడియా, యువజన, రైతు, మహిళా విభాగాల కమిటీలను ఏర్పాటు చేసి నివేదికలు అందజేయాలని కోరారు. సమావేశ అధ్యక్షురాలు నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ.. కమిటీలో నియమితులయ్యే ప్రతి సభ్యునికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంతకంతో కూడిన ప్రత్యేక ఐడి కార్డులు అందజేస్తామని తెలిపారు. సభ్యుల ఫోన్ నెంబర్లు పార్టీ నెట్‌వర్క్‌తో అనుసంధానం అవుతాయని, దీనివల్ల జగన్మోహన్ రెడ్డి నేరుగా టెలికాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి కార్యకర్తలతో మాట్లాడే అవకాశం ఉంటుందని వెల్లడించారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి, రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా కష్టపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు (పెద్దోడు), జెడ్పిటిసి ఉబ్బ సుస్మిత, ఎంపీపీ కాకా కామేశ్వరి, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామెర్ల రేవతి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి పాల్గొన్నారు. అలాగే రామలింగారెడ్డి, చిచ్చెడి మురళి, సవలం అమల, బుద్ధ ఆదినారాయణ, తోట శశి కుమార్, కాకాని సురేష్, ముత్తిబోయిన రాము, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చిచ్చడి రామారావుతో పాటు వివిధ గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, అనుబంధ కమిటీ సభ్యులు మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

## ఇందుర్తి ఎల్లమ్మ ఆలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పూజలు

**చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో కరీంనగర్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శివకుమార్-ప్రణీత దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని గౌడ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపూల నరేందర్, ఉప సర్పంచ్ అనిల్ కుమార్, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, జర్నలిస్ట్ గుడికందుల దాసు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, గౌడ సంఘ నాయకులు గట్టు రమేష్, బుర్ర స్వామి, ఆకుల శ్రీనివాస్, గట్టు మొగిలి, బుర్ర పరశురాములు, బత్తిని శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సుమంత్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బేతంచర్ల లో ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విద్యా, వైద్యం, ఉపాధి, హక్కుల కోసం నిరంతర పోరాటాలు



**బనగానపల్లె( బేతంచర్ల) ప్రజాజ్యోతి( రిపోర్టర్ యస్.భాస్కర్ )** బేతంచర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయ ఆవరణంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల నాయకులు మధు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర సమితి సభ్యులు భార్గవ్.యన్న హాజరై ఏఐవైఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ..... స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో యువజనుల హక్కులకోసం పోరాడి, అసువులు బాసిన అమరవీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) యువతకు విద్యా, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ, దేశం కోసం ప్రాణ తర్పణం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు, ఆశయ సాధన స్ఫూర్తితో 1959 మే 3వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో ఏఐవైఎఫ్ ఆవిర్భవించి నాటి నుండి నేటి వరకు యువజన, ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సమరశీల ఉద్యమాలను నిర్వహించిదని, 18 సంవత్సరాలు వచ్చిన యువతీ యువకులు అందరికీ ఓటు హక్కు కల్పించడం కోసం పోరాటం నిర్వహించి ఏఐవైఎఫ్ విజయం సాధించిందన్నారు, దేశంలో ఎంతో నైపుణ్యం కలిగిన యువతీ యువకులు ఉన్నప్పటికీ వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా, దేశ అభివృద్ధికి, ఉత్పత్తి రంగంలో యువతను జోక్యం చేసుకోకుండా పాలకులు అడుగడుగున యువతకు ఆటంకం కలిగించడమే, నేడు భారతదేశం ఉన్న దుస్థితికి కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు దేశంలో వైద్య రంగాన్ని జాతీయం చేయాలని, ప్రజలకు వైద్యం ఉచితంగా అందించాలని, ఏఐవైఎఫ్ ఎన్నో పోరాటాలు నిర్వహించింది అన్నారు, దేశ ప్రజలందరూ తమ రక్త మాంసాలతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం కారుచౌకగా అమ్మడంతో, ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నవి కూడా ఊడిపోవడంతో దేశంలోని యువత పెద్ద ఎత్తున నిరుద్యోగులుగా మారే ప్రమాదం ఉందన్నారు ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు, ప్రతిసంవత్సరం డీఎస్సి నిర్వహించి, అన్ని రకాల శాఖలలో ఖాళీలను పూర్తి చేయాలన్నారు ఏఐవైఎఫ్ లక్ష్యాల సాధన కోసం నేటి యువత భవిష్యత్తులో జరిగే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి.దస్తగిరి, ఏఐవైఎఫ్ నాయకులు ప్రసాద్, అస్లామ్, రాముడు, ఇద్రుస్, షెక్షావలి, సుబ్బయ్య, వంశీ, శ్రీను, ఆయన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కొట్టాల గ్రామంలో ఘనంగా పరిశుద్ధ జేసునామ దేవాలయ శతాబ్ది ఉత్సవాలు...పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.



**నంద్యాల :మే= 03 ప్రజాజ్యోతి (రిపోర్టర్ యస్.భాస్కర్ )** నంద్యాల జిల్లాలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలో వెలసిన పరిశుద్ధ జేసునామ దేవాలయ శతాబ్ది ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ చర్చి నిర్మించి వంద ఏళ్లు పూర్తి కావడంతో గ్రామస్తులు, క్రైస్తవ పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు మరియు వేడుకలను నిర్వహించారు.ఈ చారిత్రాత్మక వేడుకలకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శిల్పా రవి రెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, దేవాలయ చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందేళ్ల చరిత్ర కలిగిన ఈ దేవాలయం గ్రామ ప్రజలకు ఎంతో ఆత్మీయమైనదని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. చర్చి పెద్దలను, గ్రామ ప్రజలను కలిసి ఆయన శతాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిల్పా రవి రెడ్డి వెంట వైసీపీ నేతలు పలువురు స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## జోగులమ్మ కు ప్రత్యేక పూజలు చేసిన టిడిపి నాయకులు బొడ్డు, అల్లూరి



**తాళ్లపూడి, ఏప్రియల్ 3, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ జోగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల్లో రాజకీయ ప్రముఖులు సందడి చేశారు. ఆదివారం జరిగిన ఈ ఉత్సవాల్లో తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి, యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వీరికి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు.అనంతరం వీరు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి, ఆశీర్వచనం పలికారు.అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అల్లూరి విక్రమాదిత్య మాట్లాడుతూ.. జోగులమ్మ తల్లి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే ఇలాంటి జాతరలు భక్తిభావంతో పాటు సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జాతర సందర్భంగా పసివేదల గ్రామం భక్తుల కోలాహలంతో, విద్యుత్ దీపాల అలంకరణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు పెదపాటి కృష్ణ మోహన్, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వంశధార రెండో దశ నిర్మాణంలో తమ్మినేని సీతారాం కీలక భూమిక వహించారు

- రాజకీయ ప్రచారాలతో వాస్తవాలను మసకబార్చొద్దు
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఊదుతున్న బాకాలు నమ్మేది ఎవరు
- క్రెడిట్ చోర్ కోసం వాస్తవాలను విస్మరించి నిజాలు దాచటం తగదు
- ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులు పూర్తి
- కేంద్రం జోక్యం చేసి నేరేడు బ్యారేజ్ పనులు ప్రారంభించాలి
- వైసిపి యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్



**అముదాలవలస ,ప్రజాజ్యోతి న్యూస్ :** వంశధార రెండవ దశ నిర్మాణ పనుల సాధనలో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన తమ్మినేని సీతారాం ప్రధాన భూమిక వహించారని వైసీపీ యువజన విభాగం నాయకుడు తమ్మినేని చిరంజీవి నాగ్ స్పష్టం చేశారు. ఆదివారం తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన,వంశధార ప్రాజెక్ట్ చరిత్రను రాజకీయ కోణంలో కాకుండా వాస్తవాల ఆధారంగా చూడాలని పిలుపునిచ్చారు. వంశధార నదీ జలాల సమస్యకు దాదాపు ఆరు దశాబ్దాల చరిత్ర ఉందని,ఇది ఉత్తరాంధ్ర ప్రజల జీవనాధారానికి సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. 1961లో బొడ్డేపల్లి రాజగోపాలరావు ఆలోచనతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్‌కు అదే సంవత్సరం దామోదరం సంజీవయ్య శంకుస్థాపన చేయగా,ఇచ్చాపురం వరకు సాగునీరు అందించాలనే లక్ష్యం అప్పుడే నిర్ణయించబడిందని గుర్తుచేశారు. తరువాత కాలంలో ఒడిశా అభ్యంతరాల కారణంగా ప్రాజెక్ట్ దశాబ్దాల పాటు నిలిచిపోయిందని,2010లో ఏర్పాటు చేసిన వంశధార జల వివాదాల ట్రిబ్యునల్ 2017 సెప్టెంబర్ 13న ఇచ్చిన తుది తీర్పుతో ప్రాజెక్ట్‌కు చట్టబద్ధ మార్గం ఏర్పడిందన్నారు. ఆ తీర్పు ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు నేరేడు బ్యారేజ్ నిర్మాణానికి అనుమతి లభించినప్పటికీ,ఒడిశాలో 106 ఎకరాల భూసేకరణ, పునరావాసం వంటి షరతులు అమలు చేయాల్సి ఉందని వివరించారు. 2019 తరువాత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఒడిశాలో భూసేకరణ కోసం రూ.100 కోట్లకు పైగా నిధులు డిపాజిట్ చేయడం,న్యాయపరమైన అడ్డంకులను తొలగించే చర్యలు చేపట్టడం వంటి కీలక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు.అయినప్పటికీ,ఒడిశా నుంచి భూమి అప్పగింతలో ఆలస్యం కారణంగా 2026 నాటికీ నేరేడు బ్యారేజ్ నిర్మాణం ప్రారంభం కాలేదని తెలిపారు.ప్రస్తుతం ప్రత్యామ్నాయంగా కాట్రగడ్డ సైడ్‌వీర్ పనులు కొనసాగుతున్నాయని, గొట్టా బ్యారేజ్ ద్వారా తాత్కాలికంగా నీటి సరఫరా జరుగుతోందని చెప్పారు.వంశధార రెండవ దశ సాధనలో తమ్మినేని సీతారాం చేసిన కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించిన చిరంజీవి నాగ్,అముదాలవలస ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి, ప్రభుత్వ విప్ గా, సుదీర్ఘకాలం పాటు 18 శాఖలు నిర్వహించిన మంత్రిగా,శాసన సభాపతిగా జిల్లా అభివృద్ధి కోసం ఆయన నిరంతరం కృషి చేశారని అన్నారు.కేంద్రంలో జనతాదళ్ ప్రభుత్వం ఉన్న సమయంలో,అప్పటి ప్రధానమంత్రి వి.పీ.సింగ్, జలవనరుల శాఖ మంత్రి మనుభాయ్ కొటాడియా తదితరులను కలిసి,ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సూచనల మేరకు తమ్మినేని సీతారాం నేతృత్వంలో చౌదరి తేజేశ్వరరావు, తమ్మినేని శ్యామల రావు, బలగ అప్పలనాయుడు మొదలవలస, రామమూర్తి తదితరులతో కూడిన అఖిలపక్ష ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించిందని గుర్తుచేశారు.అదేవిధంగా, అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, ఒడిశా ముఖ్యమంత్రి బీజూ పట్నాయక్‌ల మధ్య ఉన్న స్నేహ సంబంధాల నేపథ్యంలో వంశధార రెండవ దశ పనులకు కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి పచ్చజెండా ఊపిందన్నారు.అనంతరం ఇరు రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తడంతో అంశం ట్రిబ్యునల్, న్యాయస్థానాల వరకు వెళ్లినా,చివరికి రెండు రాష్ట్రాలకు ప్రయోజనం కలిగే విధంగా పరిష్కార మార్గం ఏర్పడిందని వివరించారు.ఇలాంటి చారిత్రక వాస్తవాలను విస్మరిస్తూ కొందరు నాయకులు ప్రాజెక్ట్‌కు తమకే క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేయడం సరికాదని ఆయన విమర్శించారు.ముఖ్యంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేసిన వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ఒడిశాలో భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి,నేరేడు బ్యారేజ్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులతో సన్నిహితంగా మమేకమైన కిమిడి రామ్ మల్లిక్ నాయుడు





- చీపురుపల్లి నియోజకవర్గంలో విద్యా ప్రాధాన్యతను మరింతగా వెలుగులోకి తీసుకువచ్చేలా చర్యలు
- 10 వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం
- విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలపై చర్చ
- కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత
- నారా లోకేష్ నాయకత్వంలో విద్యా రంగంలో నూతన సంస్కరణలు : కిమిడి రామ్ మల్లిక్ నాయుడు

**చీపురుపల్లి , ప్రజాజ్యోతి న్యూస్ :** చీపురుపల్లి నియోజకవర్గంలో విద్యా ప్రాధాన్యతను మరింతగా వెలుగులోకి తీసుకొచ్చే విధంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పాల్గొని, 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి అత్యుత్తమ మార్కులు పొందిన విద్యార్థులతో సన్నిహితంగా మమేకమయ్యారు.విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారి విజయాలను అభినందించి, భవిష్యత్తు లక్ష్యాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యా రంగానికి కొత్త దిశను చూపుతున్న నారా లోకేష్ నాయకత్వాన్ని ప్రశంసించారు. ముఖ్యంగా విద్యా మంత్రిగా ఆయన అమలు చేస్తున్న సంస్కరణలు, విద్యార్థుల అభివృద్ధికి తీసుకొచ్చిన నూతన కార్యక్రమాలు, అలాగే '100 రోజుల ప్రణాళిక' ద్వారా సాధించిన పురోగతి గురించి వివరంగా తెలిపారు. ఈ ప్రణాళిక వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటం, డిజిటల్ విద్యా వనరులు పెరగడం, ఉపాధ్యాయ శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి మార్పులు వచ్చాయని పేర్కొన్నారు.విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడిన కిమిడి రామ్ మల్లిక్ నాయుడు , వారి భవిష్యత్తులో ఏ వృత్తిని ఎంచుకోవాలనుకుంటున్నారో తెలుసుకొని, ఆ దిశగా వారికి అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత విద్య కోసం అవసరమైన సహాయం, ఆర్థిక, శిక్షణా సదుపాయాలు కల్పించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులతో కూడా ఆయన కలిసి భోజనం చేసి, వారి సేవలను ప్రశంసించారు. విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని, వారి కృషి వల్లే ఇలాంటి ప్రతిభావంతులు ఎదుగుతున్నారని అన్నారు.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకత్వం మధ్య సాన్నిహిత్యం పెరగడమే కాకుండా, విద్యా అభివృద్ధికి ఒక ప్రేరణాత్మక వాతావరణం ఏర్పడింది.

## టీడీపీలో భారీగా చేరికలు -- ఎమ్మెల్యే బీవీ సమక్షంలో 500 మంది చేరిక





**ఎమ్మిగనూరు మే 02 (ప్రజా జ్యోతి ):** గోనెగండ్ల మండలం గంజహల్లి మరియు నందవరం మండలం మిట్టసోమపురం గ్రామాలకు చెందిన 17, 249, 250, 251 బూత్‌ల పరిధిలోని సుమారు 500 మంది వైఎస్సార్‌సీపీ మరియు ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి మరియు ఫోకస్ బూత్స్ అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ గార్ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభు త్వానికి మద్దతు తెలుపుతూ ముందుకు వస్తున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీవీ వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ సభ్యులు పోతురాజు రవికుమార్, ఏఎంసీ చైర్మన్, మండల కమిటీ సభ్యులు, నందవరం మండల అధ్యక్షులు కాసిం వలి, పీ ఏసీ చైర్మ న్ గోపాల్, మిట్ట సోమపురం లింగన్న, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, స్థానిక నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్తుకూరు ఎస్సై కొండారెడ్డికి ఆత్మీయ సన్మానం.



**ముత్తుకూరు, మే 3( ప్రజా జ్యోతి)** ముత్తుకూరు ఎస్సై కొండారెడ్డికి ఆదివారం సాయంత్రం ఆత్మీయ సన్మాన కార్యక్రమం స్థానిక పోలీస్ స్టేషన్ నందు జరిగింది. సర్వేపల్లి నియోజకవర్గం తో పాటు ముత్తుకూరు మండలం టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ నాయకత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఎస్సైగా ఆయన బాధ్యతలు తీసుకున్న సందర్భంలో అభినందిస్తూ కార్యక్రమం చేశారు. సర్వేపల్లి నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ షేక్ అలీ ముత్తు ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరిముల్లా, మైనార్టీ నాయకులు వల్లూరు భాష, షబ్బీర్, భాష తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆణిముత్యం.... టెన్త్ లో 570 మార్కులు.

విద్యార్థిని పి సుష్మ ముని ప్రియ కు అభినందనలు వెల్లువ.



**ముత్తుకూరు, మే 3( ప్రజా జ్యోతి)** పేదరికంలో జన్మించిన ఆ విద్యార్థిని 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో గ్రామీణ ఆణిముత్యం గా నిలిచారు. చదువును ప్రాణంగా చేసుకొని లక్ష్యసాధనలో ఘన విజయం సాధించారు. టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితం సాధించి శభాష్ అనిపించారు. మండల కేంద్రంలోని విబిఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కి చెందిన పి సుష్మ మునిప్రియ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 570 మార్కులు సాధించి పాసైనారు. కుటుంబ సభ్యులతో పాటు స్కూల్ ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో మెరుగైన ఉత్తీర్ణత పొందారు. ఈ సందర్భంగా పలువురు ఆ విద్యార్థినికి అభినందనలు తెలిపారు. విద్యార్థిని కృష్ణపట్నం గ్రామానికి చెందినవారు .

## విలేకరిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

గుంతకల్లు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన..




**గుంతకల్లు మే 3 (ప్రజా జ్యోతి):** విలేకరులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐకు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమానికి ఏపీయూ డబ్ల్యూజే పట్టణ ప్రధాన కార్యదర్శి బోయ వెంకటరాముడు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు జిఎం రఫీ మాట్లాడుతూ ఇటీవల చిత్తూరులో ఆంధ్ర జ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్య జరిగి వారం రోజులు కూడా గడవకముందే అనంతపురంలో మరో విలేఖరి లక్ష్మీనారాయణపై దాడి జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు.శ్రీ గీతం జూనియర్ కళాశాల యాజ మాన్యం అనుచరులతో కలిసి లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి దాడి చేయించడం, ఆయనకు రక్త గాయాలు అయ్యేలా చేయడం, కుటుంబ సభ్యుల ను భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గమని ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండా కుటుంబ సభ్యుల ముందే అవమానక రంగా ప్రవర్తించడం మరింత దారుణమని పేర్కొన్నారు.ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి, దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రతకు హామీ ఇవ్వాలని, ఇలాంటి సంఘట నలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శశిధర్ ఆచారి, బాబురావు, ఆనంద్ రాజు, శ్రీనివాసులు, గుడిసి చిన్న,కురబ హరి, గుమ్మనూరు హరి, ఖజా వలి,సుబ్బయ్య, గుమ్మనూరు నాగార్జున,రాజేష్,సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లోని జ్యువెలరీ షాపులో కాల్పులు.. భారీగా నగలు ఎత్తుకెళ్లిన దుండగులు

కరీంనగర్ జిల్లాలో దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ షాపులోకి ఐదుగురు దుండగులు తుపాకులతో చొరబడ్డారు. సిబ్బందిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి అందినకాడికి బంగారు నగలను దోచుకెళ్లారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 10.45 గంటల ప్రాంతంలో జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెలరీ సిబ్బంది షాపు తెరిచి లాకర్ల నుంచి డిస్‌ప్లేలో నగలు పెడుతున్నారు. ఆ సమయంలో రెండు బైక్‌లపై ఐదుగురు దుండగులు షాపులోకి ప్రవేశించారు. తుపాకులు చూపించి నగలు ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. వారిని సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయత్నించగా.. వారిపై 7-8 రౌండల్ కాల్పులు జరిపారు. అనంతరం పెద్ద బ్యాగ్‌లో బంగారు నగలను తీసుకుని పరారయ్యారు. ఈ కాల్పుల్లో నలుగురు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. జ్యువెలరీ షాపులో దోపిడీ గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించారు. ఘటనాస్థలిలో కొన్ని బుల్లెట్ షెల్స్, తుపాకీ మ్యాగజైన్ స్వాధీనం చేసుకున్నారు.

# మే నెల ఆఖరుకు మూల పేటలోని బాలికోన్నత పాఠశాలను తీర్చిదిద్ది విద్యార్థులకు అందుబాటులోకి తేనున్నాము

మూలపేట బాలికోన్నత పాఠశాలలో బాలికలు చేరగా మిగిలిన సీట్లను బాలుర చేత భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాము.లి

నెల్లూరులో పచ్చదనం పెంచి ఉష్ణోగ్రత తీవ్రత తగ్గించే విధంగా ఉండేందుకు

ఇప్పటివరకు 12,500 చెట్లను నాటడం జరిగింది..... మంత్రి పొంగూరు నారాయణలి

భవిష్యత్తులో చదువుకి పేదరికం అడ్డం రాకూడదు అని యజ్ఞం లా స్కూల్

అభివృద్ధి జరుగుతున్నది..... వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌లి

**మే 3: నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** నెల్లూరు నగరంలో మొత్తం 15 పాఠశాలలను దాతలు సహాయంతో అభివృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆదివారం పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మూలపేటలోని ప్రభుత్వ బాలికల పాఠశాలను మరియు అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్స్ ను గచ్చు కాలువ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలుత వీఆర్ హైస్కూల్ను అభివృద్ధి పరిచి దాతలకు చూపించడం జరిగిందని దానిని మోడల్ గా తీసుకొని నారాయణ విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ దాతలు ముందుకు వచ్చి పలు స్కూల్స్ ను అభివృద్ధి చేయుటకు చర్యలు చేపట్టారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు,రెడ్డి ల్యాబ్స్, టి.వి.యస్ మోటార్స్ తదితర దాతలు సహాయంతో పలు స్కూలును అభివృద్ధి చేయనున్నామన్నారు. ఎక్కడికి వెళ్లినా విఆర్ స్కూల్లో అడ్మిషన్లు కావాలని అడుగుతున్నారని అక్కడ ప్రస్తుతం 1050 మంది విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు ప్రస్తుతం మూలపేటలోని బాలికొన్నతో పాఠశాలను జి ప్లస్ ఫోర్ ఫౌండేషన్ తో నిర్మిస్తున్నామని తొలివిడతగా పది నుంచి 12 కోట్లు వెచ్చిస్తున్నట్లు అయన తెలిపారు. పాఠశాలలోని పూర్తి సీట్లను భర్తీ చేసే ప్రక్రియలో భాగంగా అవసరమైతే బాలురను కూడా చేర్పించుకోవడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులు సమీక్షించేందుకు డి ఎస్ ఆర్ సంస్థ వారు అనిల్ ని ఇక్కడే ఉంచారని ఆయన తెలిపారు. 2017లో వచ్చిన తుఫాను దృష్టిలో పెట్టుకొని నెల్లూరు నగర ప్రాంతం ముంపునకు గురికాకుండా ఉండే విధంగా 50 కోట్ల బడ్జెట్ నిధులతో డ్రైన్ల ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని మరో ఆరు నెలలలో ఆ పనులు పూర్తవుతాయని ఆయన అన్నారు. నగరంలో పచ్చదనం పెంపొందించే విధంగా చండీగర్ ను మోడల్గా తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఇప్పటివరకు 12,500 చెట్లు నువ్వు నాటినట్లు ఆయన తెలిపారు. ఇది కేవలం దాతలు సహాయంతో చేసినవే తప్ప కార్పొరేషన్ నిధులు ఎక్కడా లేవని అవసరమైతే సమాచార హక్కు చట్టం ద్వారా వాస్తవాలు తెలుసుకోవచ్చు అన్నారు.



అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కోసం 5500 కోట్ల రూపాయలతో చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ మూలపేటలోని స్కూలు ఒక అద్భుతమని అద్భుతంగా తీర్చిదిద్దారని ఆయన కొనియాడారు. అడిగిందే తడువుగా అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ ను స్విమ్మింగ్ పూల్ తో సహా ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టారన్నారు. వి ఆర్ హై స్కూల్ కన్నా అద్భుత రీతిలో స్కూల్స్ ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. కాలువలు, రోడ్లు, మంచినీటి వసతి తదితరాలు పూర్తి కావచ్చు అని తదుపరి ప్రాధాన్యమిస్తున్నట్లు దానిని ఒక యజ్ఞం చేపట్టడం జరిగిందన్నారు. నగర డిప్యూటీ మేయర్ రూ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నగరంలోని 15 పాఠశాలలను అభివృద్ధి చేయడం గొప్ప విషయం అన్నారు. డి ఎస్ ఆర్ కంపెనీ వారు ముందుకు వచ్చి ఇది చేయడం సంతోషమని రానున్న నెల లోపల పూర్తిచేసి పాఠశాలలను తెరిచే లోపల విద్యార్థులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ స్కూలు అభివృద్ధి ద్వారా చుట్టుపక్కల ప్రాంతాలైన మూలపేట జండా వీధి తదితర ప్రాంతాల వారికి ఎంతో ఉపయోగకరమని నేను అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూడివాడలో రూ.4 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం



**బాపట్ల మే 03 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రైతుల భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రీ-సర్వే చేపట్టి పారదర్శకంగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి తెలిపారు. నగరం మండలం పూడివాడ గ్రామంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పాల్గొని, రీ-సర్వే అనంతరం రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ, సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి రెవెన్యూ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి రైతుల భూ సమస్యలను గుర్తించి పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రీ-సర్వే ద్వారా భూమి దస్త్రాల్లో పారదర్శకత పెరిగి, భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. రైతులకు అందజేస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాలలో క్యూఆర్ కోడ్ సదుపాయం కల్పించి, భూమి వివరాలు, మ్యాప్, సరిహద్దులను సులభంగా తెలుసుకునేలా వ్యవస్థ రూపొందించినట్లు తెలిపారు. భూమి రిజిస్ట్రేషన్ అనంతరం ఆన్‌లైన్ ద్వారా వన్‌బి, అడంగల్ వివరాల్లో ఆటోమేటిక్ మార్పులు జూలై నుంచి అమల్లోకి రానున్నాయని మంత్రి వెల్లడించారు. 22ఏ సమస్యలను పరిష్కరించి రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తున్నామని చెప్పారు. గ్రామ సచివాలయాల ద్వారా భూమికి సంబంధించిన పలు సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో సుపరిపాలనకు కట్టుబడి పనిచేస్తూ, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం ముందంజలో ఉందని మంత్రి పేర్కొన్నారు. పెట్టుబడులు ఆకర్షించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. పూడివాడ గ్రామంలో రూ.4 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ మాట్లాడుతూ, పట్టాదారు పాస్ పుస్తకం రైతుకు భూ హక్కును నిర్ధారించే కీలక పత్రంగా పేర్కొన్నారు. రీ-సర్వే ద్వారా భూ వివాదాలు తగ్గి, సక్రమమైన భూస్వామ్య వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు. రెవెన్యూ శాఖను పరిపాలనలో కీ స్టోన్ గా అభివర్ణిస్తూ, ఈ రంగంలో జరుగుతున్న సంస్కరణలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట మాట్లాడుతూ, జిల్లాలో రీ-సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మొత్తం 204 గ్రామాల్లో రీ-సర్వే చేపట్టగా, ఇప్పటివరకు 60 గ్రామాల్లో పూర్తి చేసినట్లు చెప్పారు. పలు విడతలుగా మిగిలిన గ్రామాల్లో కూడా పనులు కొనసాగుతున్నాయని వివరించారు. పూడివాడ గ్రామంలో 2024 ఎకరాలకు సంబంధించిన 1166 ఖాతాల్లో 862 మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మిగిలిన సమస్యలను పరిష్కరించి త్వరలో అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు రెవెన్యూ దస్త్రాల ప్రదర్శనను మంత్రి, అధికారులు పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బి. శ్రీదేవి, వివిధ శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాన్ని బయటపెట్టడానికే బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సు

**వరంగల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నందుకు నిరసనగా ఈనెల 6న రైతు సంగ్రామ సదస్సు ను నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ వెల్లడించారు. హనుమకొండలోని హంటర్ రోడ్‌లో నిర్వహించనున్న రైతు సంగ్రామ సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం వరంగల్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. 2022 మే 6న వరంగల్‌లో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు హామీలు ఇచ్చారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఒక బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీగా, కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ మోసాన్ని బయటపెట్టడానికే నిర్వహిస్తున్న వరంగల్ రైతు సంగ్రామ సదస్సును విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వెల్లడించారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రతి గ్రామం నుంచి రైతు ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.



# ఎమ్మిగనూరు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణపై చర్యలను పరిశీలించిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు మే 02(ప్రజా జ్యోతి ):** స్థానిక పట్టణంలోని ప్రధాన సర్కిళ్లలో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండటంతో, ట్రాఫిక్ నియంత్రణ మరియు ప్రమాదాల నివారణ కోసం ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పలు ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నమయ్య సర్కిల్‌లో పైలట్ ప్రాజెక్ట్‌గా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు సీసీ కెమెరాలను పరిశీలించగా, ప్రజలు క్రమశిక్షణతో వాటిని అనుసరిస్తున్నట్లు గమనించారు. ఇదే విధంగా శివ సర్కిల్, ఓం శాంతి సర్కిల్ (ఎంజీ పెట్రోల్ బంక్), వ్యవసాయ మార్కెట్ యార్డు, పద్మశ్రీ మచాని సోమప్ప సర్కిల్‌లలో కూడా ట్రాఫిక్ సిగ్నల్స్‌తో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం చిరు వ్యాపారులు, రోడ్డు పక్కన వ్యాపారం చేసే వారు మరియు వివిధ దుకాణదారులతో మాట్లాడి పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు మరియు వన్‌వే రోడ్ల అమలుపై వివరించారు. ఈ మార్పుల వల్ల ఎవరికీ ఇబ్బందులు కలగకుండా, వారి వ్యాపారాలు మరింత మెరుగ్గా సాగేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. దీనికి వ్యాపారులు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి, గ్రామీణ మరియు గోనేగండ్ల సీఐలు, టౌన్ ఎస్‌ఐ, టీడీపీ పట్టణ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్లు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి



**ఎటపాక, మే 03 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం తోటపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారాసు సత్యనారాయణ కుమార్తె వివాహ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. భద్రాచలంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే, రంపచోడవరం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు గుల్ల ఏడుకొండలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను పూలమాలలతో అభినందించి, అక్షింతలు వేసి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు..అనంతరం సత్యనారాయణ కుటుంబ సభ్యులతో వారు కాసేపు ముచ్చటించారు. ఈ వివాహ వేడుకలో పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో ఎంపీపీ కాక కామేశ్వరి, జడ్పిటిసి ఉబ్బా సుస్మిత, మండల పార్టీ అధ్యక్షులు ఆకుల వెంకట రామారావు, చింతూరు జడ్పిటిసి మురళి, చింతూరు పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి, చింతూరు ఎంపీపీ అమల, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామెర్ల రేవతి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి తదితరులు ఉన్నారు. అలాగే పార్టీ నాయకులు శశి కుమార్, చిచ్చడి రామారావు, అంజలి, రాము, వెంకటరమణ, సురేష్, వెంకట్, నరేష్, మహేష్, శ్రీనివాస్, నరసింహారావు, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకకు భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలతో ఫంక్షన్ హాల్ సందడిగా మారింది.

# వేసవిలో చోరీలకు చెక్... ప్రజల అప్రమత్తతే కవచం -జిల్లా ఎస్పీ




**బాపట్ల మే 03 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వేసవి సెలవుల సమయంలో తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ సూచించారు. వేసవి కాలంలో అనేక కుటుంబాలు విహారయాత్రలు, తీర్థయాత్రలకు వెళ్లే నేపథ్యంలో ఖాళీగా ఉండే ఇళ్లపై దొంగల కన్ను పడే అవకాశాలు అధికంగా ఉన్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలు తీసుకోవాల్సిన ముఖ్య జాగ్రత్తలు: ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే ముందు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి విలువైన బంగారం, వెండి వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలి అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులను గమనించి వెంటనే 112కి సమాచారం ఇవ్వాలి పొరుగువారికి సమాచారం ఇచ్చి ఇళ్లపై కంటివేయించేలా చర్యలు తీసుకోవాలి ఎస్పీ తెలిపారు, ముందస్తు సమాచారం అందిన ఇళ్లపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి రాత్రి గస్తీ సమయంలో పర్యవేక్షణ పెంచుతారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న గృహాల వివరాలు సేకరించి, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదనంగా పోలీసులు చేపడుతున్న చర్యలు: రాత్రి గస్తీ విధులను ముమ్మరం చేసి సైరన్‌తో పర్యవేక్షణ అనుమానితులపై క్షుణ్ణ పరిశీలన.అవసరమైతే సాంకేతిక పరిజ్ఞానంతో వేలిముద్రల సేకరణ. నేరాల నివారణకు ఆధునిక పద్ధతుల వినియోగం.ప్రజల సహకారంతోనే చోరీలను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించి, భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కార్మికులకు ద్రోహం చేస్తూ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు

నూతన కార్మిక 4 కోడ్లు కార్మికుల పాలిట ఉరి తాళ్లు

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

ప్రపంచ ప్రజలకు శత్రువుగా వ్యవహరిస్తున్న అమెరికా,

ట్రంప్ కు మోడీ, ఎన్ డి ఏ సర్కార్ దాసోహం

కనీస వేతనం 35వేలు ఇవ్వాలి







**మదనపల్లె మే 03 ప్రజా జ్యోతి** కార్మికులకు ద్రోహం చేస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నాయని ,నాలుగు కార్మిక లేబర్ కోడ్లు కార్మికుల పాలిట ఉరితాళ్ళుగా మారాయని,కనీస వేతనం 35వేలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం నాయకులు మస్తాన్, జిల్లా కార్యదర్శి దేవా ఆరోపించారు.ప్రపంచ కార్మిక దినోత్సవం 140వ మేడే సందర్భంగా ఆదివారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం మదనపల్లి ఆధ్వర్యంలో స్థానిక సంతగేటు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం నుంచి బెంగళూరు బస్టాండ్, టౌన్ బ్యాంకు సర్కిల్, మున్సిపల్ కార్యాలయం వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించి, అనంతరం జెండా ఆవిష్కరణ భహిరంగ సభ నిర్వహించారు ఈ సందర్భంగా వారుమాట్లాడుతూబడా కాంట్రాక్టు సంస్థలకు అంచనాలు పెంచి బిల్లులు చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వం, కార్మికుల కనీస వేతనాలను ఎందుకు పెంచరని ప్రశ్నించారు కేంద్రం ,రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాలు ఉద్యోగులు, కార్మికులకు ద్రోహులుగా మారాయని, కార్పొరేట్లకు బానిసలుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు

పాత కార్మిక చట్టాల స్థానంలో కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన కార్మిక కోడ్ లు కార్మికులు పాలిట ఉరితాళ్లుగా మారాయన్నారు కార్మికులు, ఉద్యోగులు, రైతులు, కూలీలు, చిన్న వ్యాపారులకు శ్రమకు తగ్గ వేతనాలు, ఆదాయం రావటం లేదని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని కోరారు అంబానీ, అదాని తదితర బడా కార్పొరేట్ సంస్థలు ప్రజలను దోచుకుని బలిసిపోతున్నాయని మోడీ, బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని ఆరోపించారు .కార్మికులకు కనీస వేతనాలు లేవు ,రైతులకు గిట్టుబాటు ధరలు లేవు, ఉద్యోగులకు పిఆర్సి లేదు, చేతి వృత్తులు దెబ్బతింటున్నాయి, అన్ని వర్గాల శ్రమను బడా కంపెనీలు దోచుకుంటున్నాయి, వారికి పాలకులు వత్తాసునిస్తున్నారని కార్మికులు ,ఉద్యోగులు, కూలీలు ,రైతులు శ్రమజీవులు అందరూ ఐక్యం కావాలి, రాజకీయ శక్తిగా మారాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకుడు మస్తాన్, జిల్లా కార్యదర్శి దేవా, పట్టణ కార్యదర్శి తిరమల, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా, ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పోతులప్ప, వాసు ,ఇంద్రాణి, జానకి, రాధా, లోకేష్ చంద్ర, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

# కొరత లేదంటూనే బ్లాక్?

**కరీంనగర్ :** పశ్చిమాసియా యుద్ధం పేరుతో గ్యాస్ సిలిండర్లపై కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచుతూ ప్రజలపై పెనుభారం మోపుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే మోదీ బాదుడుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏకంగా ప్రతినెలా రూ.50 కోట్ల భారం మోయాల్సి వస్తోంది. ఈ విషయంలో కేంద్రం చెబుతున్న మాటలకు, పెంచుతున్న ధరలకు ఏమాత్రం పొంతన ఉండడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గృహావసరాల సిలిండర్లపై ఇటీవల పెంచిన ధరలతో ఇప్పటికే నెలకు దాదాపు రూ.10 కోట్ల భారం మోస్తుండగా, తాజాగా పెరిగిన కమర్షియల్ సిలిండర్ ధరలు వ్యాపారులకు శరాఘాతంగా మారాయి. కేవలం ఐదు నెలల్లో ఆరు సార్లు పెరగడం ఒక ఎత్తయితే.. 2025 డిసెంబర్‌తో పోల్చి చూస్తే కమర్షియల్ సిలిండర్ ధర అమాంతం రూ.1513 పెరిగింది. ఈ పెంపు వల్ల ఇక నుంచి ప్రతినెలా దాదాపు రూ.40 కోట్ల అదనపు భారం వ్యాపార రంగాలపై పడనున్నది. ఈ భారాన్ని తిరిగి ప్రజలపై వేయడానికి ఆయా హోటళ్లు రెస్టారెంట్లు సిద్ధమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. త్వరలోనే డొమెస్టిక్ ధరలు కూడా భారీగా పెరుగుతాయన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమాసియా యుద్ధం పేరుతో గత మార్చిలో గృహావసరాలకు వినియోగించే సిలిండర్‌పై రూ.60 పెంచిన విషయం తెలిసిందే. అయితే, ఆ తదుపరి కూడా మరోసారి డొమెస్టిక్ సిలిండర్ల ధరలు పెంచే దిశగా కేంద్రం ప్రయత్నాలు ప్రారంభించినట్లుగా వార్తలు వచ్చాయి. అయితే.. ఐదు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పెంచకుండా ఆపినట్టు తెలుస్తోంది. డొమెస్టిక్ సిలిండర్లపై గ్యాస్ ధరలు పెంచబోమంటూ కేంద్రం ప్రకటనలు ఇస్తున్నా నమ్మశక్యంగా లేవన్న విమర్శలు వస్తున్నాయి. గత మార్చిలో రూ.60 పెంపునకు ముందు కూడా ఇదే విషయం చెప్పింది. కానీ, రాత్రికి రాత్రే అమాంతంగా పెంచింది. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం 10,87,360 కనెక్షన్లు ఉన్నాయి. గృహ వినియోగానికి 14.2 కిలోల సిలిండర్ ధర రూ.925 ఉండగా పెంచిన రూ.60తో కలిపి చూస్తే ఆ ధర రూ.985కి చేరింది. నెలకు ఒక సిలిండర్ చొప్పున బుక్ చేసుకున్నా.. పెరిగిన ధరల ప్రకారం ప్రజలపై నెలకు దాదాపు రూ.9 కోట్ల నుంచి రూ.10 కోట్ల భారం పడుతుంది. అయితే, ఇది ఇక్కడితో ఆగే పరిస్థితి లేదని నిపుణులు పేర్కొంటున్నారు. పశ్చిమాసియా యుద్ధం పూర్తిగా సమసిపోలేదని, ఆది ఏ రూపంలో అయినా ఉండొచ్చన్న వార్తలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లోనూ ఎన్నికలు పూర్తయ్యాయి. వాటి ఫలితాలు ఈనెల 4న వెలువడనున్నాయి. ఫలితాలు ఎలా ఉన్నా.. ఆ తదుపరి డొమెస్టిక్ రేట్లు పెరుగుతాయన్న చర్చే ప్రస్తుతం జరుగుతోంది.

**కమర్షియల్‌పై నెలకు రూ.40 కోట్ల భారం**

ఇప్పుడు కమర్షియల్ సిలిండర్ పేరు చెబితే.. వ్యాపారులు బెదిరిపోతున్నారు. ఇంత రేట్లు పెరిగినా సజావుగా లభ్యం కావడం లేదు. అంతా బ్లాక్‌మార్కెట్‌కు తరలుతున్నాయి.





పెరిగిన భారమే భరించలేని పరిస్థితుల్లో ఉంటే.. ఇక మళ్లీ బ్లాక్‌లో ఒక్కో సిలిండర్‌పై రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేల వరకు అదనపు భారం భరించాల్సి వస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి 2025 డిసెంబర్ 1 నాటికి 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర రూ.1801.50గా ఉంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు కేంద్రం ఆరు సార్లు ఇబ్బడి ముబ్బడిగా ధరలు పెంచింది. 2025 డిసెంబర్‌కు నేటి ధరకు తాజాగా, పెరిగిన రూ.993ను కలుపుకొని మొత్తంగా రూ.1513 పెరగగా, ఒక్కో కమర్షియల్ సిలిండర్ ధర రూ.3,314కు చేరింది. ఉమ్మడి జిల్లాలో 2,62,936 కమర్షియల్ కనెక్షన్లు ఉండగా, తాజాగా ఒక్కో సిలిండర్‌పై పెంచిన భారాన్ని పరిగణలోకి తీసుకొని చూస్తే నెలకు ఒక్కటి బుక్ చేసినా ప్రతినెలా రూ.50 కోట్ల అదనపు భారం పడనుంది. ఈ వ్యవస్థ ఇక్కడితో ఆగడం లేదు. ఇంత పెద్ద మొత్తంలో ధరలు పెంచినా.. డిమాండ్ మేరకు కమర్షియల్ సిలిండర్లు సరఫరా కావడం లేదు. కారణం ఏమిటంటే.. బ్లాక్‌కు తరలుతున్నాయి. అక్కడ ఉన్న ధరపై అదనంగా రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేల వరకు చెల్లిస్తేనే లభ్యమవుతున్నాయి. ప్రభుత్వం అధికారికంగా పెంచిన రేట్లు ఒకవైపు.. బ్లాక్ మార్కెట్‌లో దోచుకుంటున్నతీరు మరోవైపు కలిపి ప్రస్తుతం వ్యాపార రంగాలకు తీవ్ర ఇబ్బందులను సృష్టిస్తోంది. గత జనవరి నుంచి ఏప్రిల్ చివరి వరకు రూ.200 నుంచి రూ.300 వరకు పెంచుతూ వచ్చిన కేంద్రం మే 1న మాత్రం ఏకంగా ఒక్కో సిలిండర్‌పై రూ.993 పెంచడం పెద్ద గుది బండగా మారింది. పెరుగుతున్న కమర్షియల్ ధరలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే పలు రకాల ఫుడ్‌ఐటమ్స్‌పై ధరలు పెంచిన రెస్టారెంట్లు, హోటల్ నిర్వాహకులు ఇప్పుడు మరింత పెంచే దిశగా చూస్తున్నారు. ధరలు పెంచకుండా భారాన్నిమోసే పరిస్థితి తమకు లేదంటున్నారు. ప్రధానంగా చిరు వ్యాపారులపై ఈ ప్రభావం తీవ్రంగా ఉండే పరిస్థితి కనిపిస్తోంది.

**పొంతన లేని మాటలు**

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం మనపై పడకుండా చూసుకుంటున్నామని, గ్యాస్, పెట్రోలు ఉత్పత్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని మోదీ సర్కారు పదే పదే చెబుతూ వచ్చింది. కానీ, ఆచరణలో చూస్తే మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే గృహావసరాలకు సంబంధించిన ఒక్కో సిలిండర్‌పై రూ.60 పెంచిన కేంద్రం మరింత పెంచే దిశగా ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. రూ.60 పెరిగిన తర్వాత కూడా గ్యాస్ సరఫరాపై ఆంక్షలు మాత్రం తొలగలేదు. డిమాండ్ మేరకు సరఫరా కావడం లేదు. ఒకవైపు కొరత లేదంటూ చెపుతూనే మరోవైపు ఆంక్షలు కొనసాగిస్తున్న తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక కమర్షియల్ సిలిండర్ విషయంలో మాత్రం వ్యాపార వర్గాలకు కేంద్రం షాక్‌ల మీద షాక్‌లు ఇస్తోంది. రెస్టారెంట్లు, హోటళ్లలో రేట్లు పెంచితే తద్వారా విక్రయాలు తగ్గుతాయని, వచ్చే వినియోగదారుల సంఖ్య తగ్గుతుందని పేర్కొంటున్నారు. పోనీ పెరిగిన ధరలను చూస్తే పెంచక తప్పే పరిస్థితి లేదన్న ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది. నిజానికి గ్యాస్ కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెపుతున్న మోదీ సర్కారు.. ధరలు పెంచుతూ పోవడం వల్ల ఈ భారం తిరిగి ప్రజలపైనే పడుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## విలేఖరి పై దాడి చేసిన అనంతపురం శ్రీ గీతం కళాశాల నిర్వాహకురాలు మనీషానీ వెంటనే అరెస్ట్ చేయాలి:

సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్



**గుంతకల్లు మే 3 (ప్రజా జ్యోతి):** మనం దిన పత్రికా విలేకరి లక్ష్మీనారాయణ పై శ్రీ గీతం కళాశాల నిర్వాహకురా లు మనీషా నాయర్ వ్యవహరించిన తీరు పై సిపిఐ పట్టం కార్యదర్శి ఎస్ ఎండి గౌస్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ మాట్లాడుతూ విలేకరుల పై, జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి, భావ ప్రకటనా స్వేచ్ఛకు హానికరమని ఆయన అభివ ర్ణించారు. ఈ మధ్య జర్నలిస్ట లపై, విలేకరులపై బెదిరింపు చర్యలు, దాడులు ఎక్కువ య్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మనం దినపత్రిక విలేకరి లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యుల మధ్య చిన్న పిల్లలను ఉన్న గమనించకుండా వేలు చూపి బెదిరిస్తూ అహంకా రంతో తన కాళ్ళను పట్టించు కుంటున్న శ్రీ గీతం కళాశాల నిర్వాహకురాలు మనీషా నాయర్ వ్యవహరించిన తీరు దారుణంనీ ఆయన మండిప డ్డారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న దృశ్యం చూస్తే ఆమె వ్యవహరించిన తీరు ఏపాటిదో అర్థం అవుతుందినీ అన్నారు. ఇలా వ్యవహరించిన వారి పై వెంట నే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, ఆమె పై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయాలి

లిపార్టీ బలోపేతంపై దృష్టి సారించాలి.........

టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి

క్లస్టర్ ఇంచార్జ్,యూనిట్,బూత్ ఇంచార్జ్ లకు దిశా నిర్దేశం



**హోళగుంద, మే 3,ప్రజా జ్యోతి న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందేలా, ప్రభుత్వం, ప్రజలకు వారిదిగా ఉంటూ హొళగుంద మండలానికి చెందిన కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు కో-ఇన్చార్జుల దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. ఆదివారం ఆలూరు నియోజకవర్గం నందు క్లస్టర్ ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ పార్టీ బలోపేతం, రాబోయే ఎన్నికల వ్యూహాలు, కార్యకర్తల పాత్ర వంటి కీలక అంశాలపై దృష్టి సారించాలన్నారు.ముఖ్యంగా మై టీడీపీ యాప్ వినియోగం, సభ్యత్వ నమోదు, బూత్ స్థాయి పనితీరు మెరుగుదల, ప్రజలతో మరింత సమీపంగా పనిచేయాల్సిన విధానాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలానికి సంబంధించిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఆరోగ్య భరోసా - ఎమ్మెల్యే ఏలూరి





**పర్చూరు మే 03 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా తక్షణ ఆర్థిక సాయం అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 57 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.23.02 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు చేరువగా పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా పేద కుటుంబాలు వైద్య చికిత్సల కోసం అప్పులపాలు కాకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా తక్షణ సహాయం అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకువస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ వేగంగా సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆరోగ్య సమస్యల సమయంలో ప్రజలు ప్రభుత్వంపై నమ్మకం ఉంచి సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేస్తున్నారని, వారికి సహాయం అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రహదారి మంజూరు ఒకచోట నిర్మాణపు పనిమరొకచోట

## ఇది ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారి వ్యవహార శైలి.

## ప్రశ్నిస్తే తెలుగుదేశం పార్టీ నాయకుడు పై అధికారి తిరుగుబాటు.



**అనంతగిరి మండలం. మే3.** ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. వైయస్సార్ ప్రభుత్వం మారుమూల గిరిజన గ్రామాలకు రహదారుల సౌకర్యం కల్పించడంలో పూర్తిగా విఫలంచెందింది. కూటమి ప్రభుత్వంఏర్పడ్డాక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల కాలంలో గిరిజన ప్రాంతంలో సందర్శించిన సంగతి తెలిసిందే. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం. గుమ్మ గ్రామ పంచాయతీ పరిధి గిరిజన గ్రామాలు గుమ్మ.నిమ్మ ఊట. మీరికి దొంగడ. మద్దిపాడు. కరకవలస. పోరులు వలస. కరవేసు చెరుకు బిడ్డ గ్రామాలకు పక్క తారు రోడ్ల నిర్మాణాల కొరకు అడవి తల్లి బాట కార్యక్రమం కింద 11. కోట్ల రూపాయలు నిధులు కూటమి ప్రభుత్వం మంజూరు చేయగా మంజూరు చేసిన నిధులతో(టెండర్ ప్రక్రియ గనుక )సంవత్సరం క్రితం కాంట్రాక్టర్ పనుల ప్రారంభించి 6.గ్రామాలలో పనులు చేపట్టారు.మిగతా రెండు గ్రామాలు అనగా కరేవేసు.చెరుకు బిడ్డ గ్రామాలలో నేటికీ పనులు ప్రారంభించి పూర్తి చేయలేదు ఈ విషయంపై అనంతగిరి మండల ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారి గణేష్ ను తెలుగుదేశం పార్టీ గుమ్మ గ్రామపంచాయతీ అధ్యక్షుడు పాడి నగేష్.గుమ్మ మాజీ ఎం.పీ.టీ.సీ సోమి నాయుడు ప్రజలుకలిసి రహదారి నిర్మాణపు పై ప్రశ్నిస్తే ఇంజనీరింగ్ అధికారి గణేష్ తిరుగుబాటు ధోరణితో వ్యవహరిస్తున్నారని అధ్యక్షుడు పాడి ఆదివారం నాడు అనంతగిరిలో విలేకరులను కలిసి తెలిపారు. కరివేసి గ్రామము నుండి చెరుకుబిడ్డ గ్రామానికి ఒక కిలోమీటర్ తారు రోడ్డు నిర్మాణం చేపట్టివలసి ఉండగా నిర్మాణం చేయకుండా మంజూరు కానీ ప్రాంతం బూసిపాడు గ్రామానికి రహదారినిర్మాణం చేపట్టారని నాయకులు తీవ్రంగా ఆరోపించారు. రహదారుల మంజూరు ఒకచోట అయితే మంజూరు కానిచోట రహదారి నిర్మాణం చేపట్టి ఉన్నారని నాయకులు తెలిపారు. కాంట్రాక్టర్.ఇంజనీరింగ్ అధికారి కుమ్మక్కై రహదారుల నిర్మాణాలలో అక్రమాలకు పాల్పడుతున్నారని కరివేషు.చెరుకుబడ్డ గ్రామ రహదారి నిర్మాణం చేపట్టినట్టు రికార్డులలో చూపించి బిల్లులు మార్చినట్లు తెలిసిందని అనుమానాలు అనుమానం వ్యక్తం చేశారు. అధికారి తీరుపై అనంతగిరి ఎం.పీ.డీ.ఓకార్యాలయంలో సోమవారం జరుగు గ్రీవెన్స్ కార్యక్రమంలో ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# ఘనంగా ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై యువత పోరాటాలకు సిద్ధం కావాలి**

**రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

**ఎఐవైఎప్67 వ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఎఐవైఎప్ జిల్లా కార్యదర్శి నాగరాముడు అధ్యక్షతన జరిగింది**

**లినంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయం ఎదుట ఎఐవైఎప్ జెండా ఆవిష్కరణ చేసిన ఎఐవైఎప్ మాజీ నాయకులు డి. శ్రీనివాసులు**




**నంద్యాల:మే=03 ప్రజాజ్యోతి (రిపోర్టర్ యస్ భాస్కర్)** నంద్యాల జిల్లా కేంద్రంలో ఎఐవైఎప్ జిల్లా కార్యదర్శి జి. నాగరాముడు అధ్యక్షతన ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఐవైఎప్ జిల్లా కార్యదర్శి జి. నాగరాముడు మాజీ ఎఐవైఎప్ నాయకులు శ్రీనివాలుసు హాజరై జండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దాదాపు 12 సంవత్సరాలు పైబడి అధికారంలో ఉన్నారు, అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యువతకు మాట ఇచ్చి ఆ మాటను గాలికి వదిలేసారని మండిపడ్డారు, దేశంలో యువతకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసి తన మిత్రులైన అంబానీ అదానిలకు ఈ దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ ఆస్తులన్నీ కట్టబెడుతున్నారని మండిపడ్డారు, , రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం జనసేన బిజెపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలు ఇచ్చి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 38వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తా ఉన్నా దాని ఊసు ఎత్తలేదని మండిపడ్డారు,, మరోపక్క ప్రతి నిరుద్యోగునికి నిరుద్యోగ భృతి ఇస్తామని ఇచ్చేటువంటి హామీను గాలికి వదిలేసారని మండిపడ్డారు,, నిరుద్యోగులకు యువతకు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో ఎఐటియుసీ నంద్యాల పట్టణ కార్యదర్శి ధనుంజేయ్ ఎఐయస్ ఎప్ జిల్లా అధ్యక్షులు ప్. ఎర్రిస్వామి. ఎఐవైఎప్ నాయకులు శ్రీకాంత్ మధు పామూలేటి మహేష్ యువకులు మనోజ్ సిద్దు హైదర్ బాబు తదితరులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు కోసం ఉద్యమించాలి

**ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్**

**5 చోట్ల మే డే జెండాల ఆవిష్కరణ** గుంతకల్లు మే 3 (ప్రజా జ్యోతి): మే డే స్ఫూర్తితో కార్మికులంతా ఐక్యంగా ఉద్యమ స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ రద్దు కోసం ఉద్య మించాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సురేష్ పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని రామి రెడ్డి కాలనీ, ఉమామహేశ్వర్ నగర్, భగత్ సింగ్ కాలనీ, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఆటో స్టాండ్, కసాపురం రోడ్డు ఆటో స్టాండ్ లో 5 సెంటర్లలో మే డే జెండా ఆవిష్కరణలు చేశారు. అంతర్జాతీయ స్థానిక పోరాట దినోత్సవం మే డే జెండాల ఆవిష్కరణ మే 1 నుండి 5 తేదీ వరకు ప్రతి సంవత్సరం నిర్వహించుకోవడం జరుగుతుందని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సురేష్ మాట్లాడుతూ చికాగోనగర పురవీధుల్లో పని గంటల తగ్గింపు కోసం జరిగిన విరోచిత పోరాటంలో కార్మికు లు అసువులు బాసిన సంద ర్భంగా ఆనాడు కార్మికు ల హక్కులకు గుర్తుగా ఎర్రజెం డా వెలిసిందన్నారు. ఈ కాలక్రమం లో ఎనిమిది గంటల పని దినాన్ని సాధించి పెట్టిందని, కార్మికులతో 24 గంటలు పనిచేసే దాస్య సుంక లాల నుండి కార్మిక వర్గానికి విముక్తి కలిగించిన పోరాటమే మేడే అని పేర్కొన్నారు.దేశాని కి స్వతంత్రం వచ్చి 77 వసంతా లు గడిసిపోతున్న కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభు త్వం ప్రభుత్వ రంగ సంస్థల ను, ఫ్యాక్టరీలను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తుందని ఆరోపించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల శ్రమదోపిడి పెరిగిందని పెట్టుబడిదారీ వర్గా లకు కార్మికుల శ్రమను అదనంగా దోచిపెట్టడం కోసం కార్మిక చట్టాల సవరణతో పాటు ఎన్నో పోరాటాలతో సాధించుకున్న పని గంటల



తగ్గింపును ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచిన ఘనత ఈ బిజెపి ప్రభుత్వా నికి దక్కుతుందని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రాప్తం కూడా మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు అమలుపరచ డానికి అతి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ 8 గంటల పని విధానాన్ని 12 గంటల పని విధానాన్ని మార్పు జీవో ఇవ్వడం జరిగింది. ఏందిరా రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను, నాలుగు లేబర్ కోట్లను రద్దు పరచేంతవరకు ఆందోళన కార్యక్రమాలకు కార్మిక వర్గం నిర్వహించాలని పిలుపుని వ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుణోదయ సంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకులు చంద్రప్ప , ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు దావీదు, రాజశేఖర్ శెట్టి, రఘునాథ్ రెడ్డి, రాందాస్, పిఓడబ్ల్యూ నియోజకవర్గ కార్యదర్శి ఆశాబీ మాబూనీ, పి డి ఎస్ యు నియోజవర్గం కార్యదర్శి వినోద్, భరత్, సాయి, ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు షేక్షావలి భాష, గోపి, కృష్ణ, ఈశ్వరయ్య, దాదు బి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఆకివీడు అక్రమ అరెస్టులను ఖండించిన బీఎస్పీ జిల్లా ఇన్చార్జి బైనేని శ్రీనివాసరాజు

**గుంతకల్లు మే 3 (ప్రజా జ్యోతి):** బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వా మ్యుతంగా, శాంతియుతంగా ఆదివారం తలపెట్టిన చలో ఆకివీడు కార్యక్రమానికి తరలి వెళ్లిన బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు బందెల కుమార్ ని మరియు రాష్ట్ర నలుమూల నుంచి వచ్చిన అనేకమంది బీఎస్పీ నాయకులను, కార్యక ర్తలను ఎక్కడికక్కడ ముట్ట డించి అరెస్టులు చేయడం అన్యాయం,అతి దారుణమని బి.ఎస్.పి గుంతకల్లు నియోజ కవర్గం ఇంచార్జ్ మరియు జిల్లా ఇన్చార్జ్ బైనేని శ్రీనివాస రాజు అన్నారు. ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఆదివారం గుంతకల్లు పట్టణం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఆకివీడులో దళితులకు జరిగిన అన్యా యాన్ని ప్రశ్నిస్తూ, దళితుల ఆత్మగౌరవాన్ని బుగ్గి పాలు చేస్తున్న బడా బాబుల, అగ్రకు ల పార్టీల ప్రజా ప్రతినిధులు రఘురామకృష్ణం రాజు ఆగడాలను ప్రశ్నిస్తూ,ఆకివీడు దళితులకు అండగా నిలబడ డానికి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాలతో "చలో ఆకివీడు" కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా తరలివచ్చిన



నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయడా నికి పోలీసులను ఉసిగొల్పిన రాష్ట్ర ప్రభుత్వ పిరికి బందచర్యగా భావిస్తున్నా మని,ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు చర్యగా బావిస్తు న్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పట్టణ అధ్యక్షుడు బోయ రాధాకృష్ణ, నియోజకవర్గం ఉపాధ్యక్షురా లు ఎం. జామిని, పట్టణ ఉపాధ్యక్షురాలు వి.సాజిద బేగం, కోశాధికారి వై.ఆనంద్, షేక్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌదేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి



**నంద్యాల:మే = 3 ప్రజాజ్యోతి (రిపోర్టర్ యస్.భాస్కర్ )** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరంలో వెలసిన శ్రీ చౌదేశ్వరీ దేవి అమ్మవారికి టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు బైరెడ్డి రాజశేఖరరెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ప్రధాన అర్చకులు రామకృష్ణ శర్మ బైరెడ్డి చే శ్రీ చౌదేశ్వరీదేవి అమ్మవారికి కుంకుమర్చన, అలంకరణ దర్శనం చేయించి, ఆశీర్వచనం చేశారు. అనంతరం తీర్థ ప్రసాదం అందించి శేష వస్త్రంతో బైరెడ్డి రాజశేఖరరెడ్డిని సన్మానం చేశారు.

## పలు వివాహాలకు హాజరైన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె :మే= 03 ప్రజాజ్యోతి (రిపోర్టర్ యస్.భాస్కర్ )** బనగానపల్లె నియోజకవర్గం లోని పలు వివాహ కార్యక్రమాలకు హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన బుడ్డా రాజశేఖర్ రెడ్డి



నంద్యాల: మే= 03 ప్రజాజ్యోతి (రిపోర్టర్ యస్.భాస్కర్ ) అదివారం నాడు గద్వాలలోని వజ్ర అభినందన్ కన్వెన్షన్ నందు జరిగిన కాత శ్రీనివాస రెడ్డి కుమార్తె డా.మౌన వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి ఈ కార్యక్రమంలో టిడీపి నాయకులు బుడ్డా అబిమానులు పాల్గొన్నారు.

## శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గుర్రపు పరుగు పంద్యాలు




**కోవెలకుంట్ల: మే = 03 ప్రజాజ్యోతి (యస్.భాస్కర్ రిపోర్టర్)** కోవెలకుంట్ల శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గౌరవ శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు మరియు గౌరవ శ్రీ బిసి రామ్నాథ్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో గుర్రం బండి పందెములు శ్రీ పాండురంగ స్వామి ఉత్సవ కమిటీ వారు నిర్వహించినారు ఇందులో భాగంగా మొదటి బహుమతి 1ర్ ఫ్రైజ్ బనగానపల్లె ఖాజా గుర్రం 10 కిలోమీటర్ల దూరాన్ని19ని"28"07మి'సే లు చేదించి పదివేల రూపాయల నగదు బహుమతి గెలుపొందినారు బహుమతి దాత :- శ్రీ పాండురంగ స్వామి కమిటీ కోవెలకుంట్ల రెండో బహుమతి 2అ౦ ఫ్రైజ్ ఆత్మకూరు రసూల్ గుర్రం 10 కిలోమీటర్ల దూరాన్ని 20ని"18సె"89'మి'సె చేదించి ఐదు వేల రూపాయల నగదు బహుమతి పొందింది బహుమతి ధాత :-ా. పృధ్వీరాజ్ కోవెలకుంట్ల మూడో బహుమతి 3తీఁ ఫ్రైజ్ సి పెద్దయ్య కోవెలకుంట్ల వారిగుర్రం 10 కిలోమీటర్ల దూరం 20"ని 52సె" 33మి"సె లో చేదించి 3000 రూపాయలను గెలుపొందినారు బహుమతి దాత :- జ. దినేష్ కోయిలకుంట్ల ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గుద్దేటి చిన్న వెంకటసుబ్బారెడ్డి ( గుండయ్య), కరిమద్దుల మురళీకృష్ణ, పెనుగొండ రాజశేఖర్, కోవెలకుంట్ల మార్కెట్ డైరెక్టర్ గౌరా చెన్నకృష్ణుడు ( కిట్టు), కరిముద్దుల లక్ష్మీ నాగేంద్రబాబు, సింగారెడ్డి రామ్మోహన్ రెడ్డి, కొమ్ము సుబ్బారావు ( రాజు), మరియు ఆలయ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## రెండు వారాల పాటు మైదాను తినడం మానేస్తే

# శరీరంలో జరిగే మార్పులు ఇవే



మైదా (=వటఅఅవస ఖీశ్రీశీబతీ) మనకు తెలియకుండానే రోజువారీ ఆహారంలో భాగమైపోయిన పదార్థం. బ్రెడ్, బిస్కెట్లు, నూడుల్స్, కేకులు, పేస్ట్రీలు వంటి అనేక వంటకాలలో దీన్ని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. రుచిగా ఉన్నప్పటికీ, ఇందులో పోషకాలు తక్కువగా ఉండటం, జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉండడంతో, ఆరోగ్య నిపుణులు దీనిని పరిమితం చేయాలని సూచిస్తున్నారు. అందుకే కొందరు కొంతకాలం మైదాను పూర్తిగా మానేసి శరీరంలో వచ్చే మార్పులను గమనిస్తున్నారు. కేవలం రెండు వారాల పాటు మైదా తీసుకోకుండా ఉంటే కొన్ని స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

**జీర్ణ వ్యవస్థకు..**

మైదాను ఆహారం నుంచి తొలగించడంతో జీర్ణక్రియలో మెరుగుదల కనిపిస్తుంది. ఫైబర్ లేని మైదా జీర్ణక్రియను మందగింపజేస్తుంది. దానికి బదులుగా సంపూర్ణ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు తీసుకుంటే ఉబ్బరం తగ్గి, పొట్ట తేలికగా అనిపిస్తుంది. అలాగే శక్తి స్థాయిలు స్థిరంగా మారుతాయి. మైదాతో తయారైన పదార్థాలు రక్తంలో చక్కెరను వేగంగా పెంచి, వెంటనే తగ్గిస్తాయి. దీంతో అలసట, నీరసం వస్తాయి. మైదా మానేయడం వల్ల ఈ మార్పులు తగ్గి, శక్తి స్థాయి సంతులితంగా ఉంటుంది. ఆకలి కూడా నియంత్రణలోకి వస్తుంది. మైదా ఎక్కువసేపు తృప్తిని ఇవ్వదు కాబట్టి తరచూ తినాలనిపిస్తుంది. కానీ ఫైబర్, ప్రోటీన్ ఉన్న ఆహారం తీసుకుంటే ఎక్కువసేపు నిండుగా అనిపించి అనవసరంగా తినడం తగ్గుతుంది. బరువు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది.

**చర్మ సంరక్షణకు..**

మైదా పదార్థాల్లో ఎక్కువగా ఖాళీ క్యాలరీలు, చక్కెరలు, కొవ్వు ఉంటాయి. వీటిని తగ్గించడం వల్ల అదనపు క్యాలరీలు తగ్గి, కొంతవరకు బరువు నియంత్రణలోకి వస్తుంది. ఉబ్బరం కూడా తగ్గినట్లు అనిపిస్తుంది. చర్మంపై కూడా స్వల్ప మార్పులు కనిపిస్తాయి. ప్రాసెస్డ్ ఆహారం తగ్గించడంతో శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గి, మొటిమలు లేదా చర్మ సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. మైదా మానేసిన మొదటి రోజుల్లో తినాలనే కోరికలు పెరగవచ్చు. ముఖ్యంగా బ్రెడ్, బేకరీ పదార్థాలు ఎక్కువగా తీసుకునే వారికి ఇది సహజమే. అయితే కొద్ది రోజుల్లోనే శరీరం అలవాటు పడడంతో ఈ కోరికలు తగ్గిపోతాయి. మైదా పిండిని మానేయడం వల్ల ఈ విధంగా మన శరీరంలో అనేక మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

**వీటిని తీసుకోవాలి..**

మైదాను మానేటప్పుడు దానికి బదులుగా సంపూర్ణ గోధుమలు, జొన్నలు, రాగులు, ఓట్స్, పప్పులు వంటి పోషకాహారం తీసుకోవడం అవసరం. కేవలం మైదాను మానేయడం సరిపోదు, మొత్తం ఆహార నాణ్యతను మెరుగుపరచడం ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. రెండు వారాల పాటు మైదాను దూరం పెట్టడం ద్వారా శరీరంలో వచ్చే చిన్న మార్పులను గమనించవచ్చు. ఇది కఠిన నియమం కాదు, కానీ మన ఆహారం శరీరంపై ఎలా ప్రభావం చూపుతుందో అర్థం చేసుకునేందుకు మంచి అవకాశమని నిపుణులు సూచిస్తున్నారు.

## స్ట్రెస్ తగ్గించడానికి తక్షణం చేయగల సులభమైన పద్ధతులు ఏమిటి..?



నిద్రలేమి ఉన్నప్పుడు వెంటనే నిద్ర పట్టడానికి ఏమి చేయాలి? ఆందోళన వచ్చినప్పుడు వెంటనే ఎలా తగ్గించుకోవాలి? ఐదు నిమిషాల్లో మనసును ప్రశాంతంగా చేసుకోవడం ఎలా? శ్వాస వ్యాయామాలు స్ట్రెస్ తగ్గించడంలో ఎలా సహాయపడతాయి? రాత్రి నిద్రకు ముందు చేయాల్సిన అలవాట్లు ఏమిటి? ఎక్కువగా ఆలోచించడం ఎలా తగ్గించాలి?ఫోన్, స్క్రీన్ వాడకం నిద్రపై ఎలా ప్రభావం చూపుతుంది? ధ్యానం వెంటనే రిలాక్స్ కావడానికి సహాయ పడుతుందా? ఆందోళన సమయంలో మనసును మళ్లించడం ఎలా? స్ట్రెస్ ఉన్నప్పుడు ఏ ఆహారం తీసుకోవాలి? నిద్రలేమి సమస్యకు సహజ పరిష్కారాలు ఏమిటి? శరీరం, మనసు రిలాక్స్ కావడానికి బెస్ట్ టెక్నిక్స్ ఏవి? మ్యూజిక్ లేదా సౌండ్స్ స్ట్రెస్ తగ్గించడంలో ఉపయోగ పడతాయా? రోజువారీ జీవితంలో స్ట్రెస్‌ని ఎలా కంట్రోల్ చేయాలి? ఒక్కసారిగా ఆందోళన వచ్చినప్పుడు వెంటనే ఏమి చేయాలి?

రాత్రి పడుకున్న తర్వాత కూడా ఆలోచనలు ఆగకపోతే ఎలా నియంత్రించాలి? స్ట్రెస్ వల్ల శరీరంపై వచ్చే లక్షణాలు ఏమిటి? నిద్రపోవడానికి ముందు ఏవి చేయకూడదు?కాఫీ లేదా టీ ఎక్కువగా తాగితే నిద్రపై ప్రభావం ఉంటుందా? యోగా ద్వారా స్ట్రెస్ తగ్గించుకోవచ్చా? ఏ ఆసనాలు మంచివి? రోజు ఎంతసేపు ధ్యానం చేస్తే మంచి ఫలితం వస్తుంది? పనిలో ఒత్తిడిను ఎలా మేనేజ్ చేయాలి? ఎక్కువగా ఆలోచించడం ఆపడానికి ఏ టెక్నిక్స్ ఉపయోగపడతాయి? ఆందోళన వల్ల గుండె వేగంగా కొట్టుకోవడం సాధారణమేనా?రాత్రి నిద్ర మధ్యలో మేల్కొన్నప్పుడు మళ్లీ నిద్రపోవడానికి ఏమి చేయాలి? మొబైల్ ఫోన్ వాడకం నిద్రలేమికి ఎలా కారణమవుతుంది? స్ట్రెస్ తగ్గించడానికి ఏ పండ్లు, ఆహారం మంచివి? ప్రకృతి దగ్గర గడపడం మానసిక ప్రశాంతతకు ఎలా సహాయపడుతుంది? రోజువారీ వ్యాయామం నిద్రను ఎలా మెరుగుపరుస్తుంది? ఆందోళన ఎక్కువైతే డాక్టర్‌ను ఎప్పుడు సంప్రదించాలి? మ్యూజిక్ థెరపీ నిజంగా స్ట్రెస్ తగ్గిస్తుందా? డీప్ బ్రిదింగ్ ఎలా చేయాలి? రోజుకు ఎంతసేపు స్క్రీన్ టైమ్ ఉండాలి? నిద్రలేమి వల్ల దీర్ఘకాలంలో వచ్చే సమస్యలు ఏమిటి? స్ట్రెస్ తగ్గించడానికి హాబీలు ఎంతవరకు సహాయపడతాయి? ఉదయం అలవాట్లు మానసిక ఆరోగ్యంపై ఎలా ప్రభావం చూపుతాయి? ఆందోళన సమయంలో శరీరాన్ని రిలాక్స్ చేయడానికి ఏమి చేయాలి? నిద్రకు సరైన టైమ్ ఏమిటి?మైండ్‌ఫుల్‌నెస్ (ఎఱఅఅంటబశ్రీఅవంం) అంటే ఏమిటి? అది ఎలా ఉపయోగపడుతుంది? అనే అంశాలను గురించి ప్రముఖ వైద్యనిపుణులు డా.విక్రాంత్ సింగ్ ఠాకూర్ సాక్షి లైఫ్ కు వివరించారు. ఆ విశేషాలు ఈ కింది వీడియో చూసి తెలుసుకోండి..

## ఆరోగ్యానికి మేలే అయినా..



వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరికీ అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో కొబ్బరి నీళ్లు చాలా మందికి సహజ శీతల పానీయంగా మారుతుంది. అయితే ఇటీవలి కాలంలో ఇది నిజంగా అంత ఉపయోగకరమా? లేక సోషల్ మీడియా ప్రభావంతో అతిగా ప్రాచుర్యం పొందిందా? అనే చర్చ కూడా ఎక్కువగా జరుగుతోంది. దేశంలో చాలా ప్రాంతాల్లో కొబ్బరి నీటిని కేవలం వేసవిలోనే కాకుండా సంవత్సరమంతా తాగుతారు. వీటిలో ఉండే ఎలక్ట్రోలైట్స్ శరీరానికి అవసరమైన ద్రవ సమతౌల్యాన్ని అందించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఇవి కండరాల నొప్పులను తగ్గించడంలో, డీహైడ్రేషన్‌ను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒక గ్లాస్ కొబ్బరి నీటిలో ఒక మీడియం సైజు అరటిపండుతో సమానమైన లేదా అంతకంటే ఎక్కువ మొత్తంలో పొటాషియం ఉంటుంది. అదేవిధంగా కొబ్బరి నీటిలో మెగ్నీషియం, కాల్షియం వంటి ఖనిజాలు కూడా కొంతమేర లభిస్తాయి. ఇవి చెమట ద్వారా కోల్పోయే ఖనిజాలను భర్తీ చేయడంలో సహాయపడతాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఇది తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం. సోడాలు, ప్రాసెస్ చేసిన జ్యూస్‌లతో పోలిస్తే ఇందులో చక్కెర శాతం తక్కువగా ఉంటుంది (సుమారు 4–6 శాతం). అందువల్ల ఇది ఆరోగ్యకరమైన పానీయంగా పరిగణించబడుతుంది. అయితే తాజా కొబ్బరి నీరే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్యాకేజ్డ్ రూపంలో వచ్చే కొబ్బరి నీటిలో మైక్రోప్లాస్టిక్స్, ప్రిజర్వేటివ్స్, కృత్రిమ రుచులు కలిసే అవకాశం ఉండటం వల్ల దాని పోషక విలువలు తగ్గిపోతాయి. అంతేకాకుండా పరిశోధనలు చెబుతున్నట్లు, సాధారణంగా కూర్చునే జీవనశైలి ఉన్నవారికి ఇది సాధారణ నీటితో పోలిస్తే ప్రత్యేక ప్రయోజనం ఇవ్వదు.

**సంప్రదాయ పానీయాలను మరువద్దు..**

ఇక సంప్రదాయ పానీయాలు కూడా కొబ్బరి నీటికి సమానంగా లేదా మరింత ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. చాస్ (మజ్జిగ) ప్రోబయోటిక్ గుణాలు కలిగి ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సత్తు పానీయం శక్తిని నిలకడగా అందిస్తుంది. బేల్ శర్బత్ వంటి పానీయాలు వేడి వల్ల కలిగే జీర్ణ సమస్యలను తగ్గించడంలో ఉపయోగపడతాయి. ఇవి తక్కువ ఖర్చుతో లభించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. అయితే కొబ్బరి నీటిని అధికంగా తీసుకోవడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఇందులో పొటాషియం అధికంగా ఉండటం వల్ల హైపర్‌కలీమియా అనే పరిస్థితి ఏర్పడి ప్రాణాపాయం కలిగిస్తుంది. అలాగే ఎక్కువగా తాగితే విరేచనాలు, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి.

**ఎంత పరిమాణంలో తాగాలి..**

ప్రీ–డయాబెటిస్ ఉన్నవారిలో కొబ్బరినీళ్లు షుగర్ స్థాయిలను పెంచే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. సోడియం తక్కువగా ఉండటం వల్ల కొన్ని ప్రత్యేక ఆరోగ్య సమస్యలున్నవారికి ఇది సరిపోదు. కాబట్టి కొబ్బరి నీటిని సరైన పరిమాణంలో మాత్రమే తీసుకోవడం మంచిది. సాధారణంగా ఆరోగ్యవంతులైన వ్యక్తులు రోజుకు సుమారు 100–150 మిల్లీలీటర్ల వరకు తీసుకోవచ్చు. ఖాళీ కడుపుతో తీసుకుంటే శరీరం దాని పోషకాలను మెరుగ్గా గ్రహిస్తుంది. కొబ్బరి నీరు ఒక సహజమైన, ఆరోగ్యకరమైన పానీయం అయినప్పటికీ ఇది ఏదైనా అద్భుత ఔషధం కాదు. ప్రాసెస్ చేసిన పానీయాలకంటే ఇది మెరుగైనదే కానీ, సాధారణ నీటిని పూర్తిగా భర్తీ చేయదు. ఆర్థికంగా చూస్తే కొంతమందికి ఇది ఖరీదైన ఎంపిక అవుతుంది. అందువల్ల శరీర అవసరాలు, అందుబాటు ఆధారంగా పానీయాలను ఎంచుకోవడం ఉత్తమం. వేసవిలో హైడ్రేషన్ ముఖ్యమని, పానీయం ఏదైనా కావచ్చు, కానీ మితిమీరకుండా తీసుకోవడం మరింత ముఖ్యమైందని నిపుణులు సూచిస్తున్నారు.




## బిజినెస్

### అమ్మకాల్లో హవా.. టీవీఎస్ రికార్డ్!



టీవీఎస్ మోటార్ ఏప్రిల్‌లో 4,73,970 వాహనాలు విక్రయించింది. గతేడాది ఇదే నెలలో అమ్మిన 4,43,716 యూనిట్లతో పోలిస్తే ఇవి 7% అధికంగా ఉన్నాయి. టూ వీలర్స్ మొత్తం విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 6% పెరిగి 4,30,150 నుంచి 4,55,333 యూనిట్లకు చేరాయి. దేశీయ ద్విచక్ర వాహన విక్రయాల్లో 8 శాతం వృద్ధి సాధించింది. గతేడాది ఏప్రిల్‌లో 3,23,647 యూనిట్లుగా ఉన్న అమ్మకాలు, ఈ ఏడాది 3,48,545 యూనిట్లకు చేరాయి. గతేడాది 1,69,741 యూనిట్లుగా ఉన్న స్కూటర్ల విక్రయా లు, ఈసారి 24 శాతం వృద్ధితో 2,11,158 యూనిట్లకు పెరిగాయి. అయితే.. మోటార్‌సైకిళ్ల అమ్మకాల్లో వేగం కొంత తగ్గింది. గత ఏడాది ఏప్రిల్‌లో 2,20,347 యూనిట్లు అమ్ముడవగా, గత నెలలో ఆ సంఖ్య 2,00,039 యూనిట్లకు పరిమితమైంది.

### సాఫ్ట్‌వేర్ రంగంలో 18 ఏళ్ల అనుభవం.. ఏఐ దెబ్బకి మెక్‌డొనాల్డ్స్‌లో..



సాంకేతిక రంగంలో కృత్రిమ మేధ సంచలనాలు సృష్టిస్తోంది. ఈ ఏఐ కారణంగా ఉద్యోగాలు పోతాయనే ఆందోళన రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఈ క్రమంలో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా ఏళ్ల అనుభవం ఉండి.. ఏఐ కారణంగా ఉద్యోగం కోల్పోయానంటూ ఓ వ్యక్తి పెట్టిన పోస్టు నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఏఐ కారణంగా ఎనిమిది నెలల క్రితం తాను ఉద్యోగం కోల్పోయానంటూ ఆ వ్యక్తి తన పోస్టులో పేర్కొన్నాడు. తమ బృందంలో 12 మంది ఐటీ ఉద్యోగులం ఉండేవాళ్లమని, కంపెనీ మా అందరినీ తొలగించి కేవలం ఇద్దరు ఏఐ నిపుణులను నియమించుకుందని తెలిపాడు. 100కు పైగా ఉద్యోగాలకు అప్లై చేసినా జాబ్ దొరకలేదని వెల్లడించాడు. చివరకి కుటుంబ పోషణ కోసం ప్రస్తుతం మెక్‌డొనాల్డ్స్‌లో చేరినట్లు తెలిపాడు. తనకు తెలిసిన అనేక మంది అనుభవజ్ఞులైన ఇంజినీర్లు కూడా ప్రస్తుతం ఇదే సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలిపాడు. వారిలో కొందరు సంబంధంలేని ఉద్యోగాల్లో చేరినట్లు వెల్లడించాడు. ఈ పోస్టు తాజాగా నెట్టింట తీవ్ర చర్చకు దారి తీయగా.. నెటిజన్లు దీనిపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆ ఇంజినీర్ ఆవేదనను సమర్థిస్తూ కామెంట్లు పెడుతుండగా. మరికొందరు అనుభవం ఉన్నవారు ఏఐ సాధనాలు నేర్చుకుంటే.. వారికి డిమాండ్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.

# చమురు ఉత్పత్తి పెంపునకు ఒపెక్ ఓకే.. కానీ, కాగితాల మీదే!

ఇంటర్నెట్ డెస్క్: జూన్ నెలలో చమురు ఉత్పత్తి కోటాను పెంచేందుకు చమురు ఎగుమతి దేశాల సమాఖ్య ఒపెక్ం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే, ఇరాన్- అమెరికా వ్యవహారం కొలిక్కి రాకపోవడం, హర్మూజ్ జలసంధి ఇంకా తెరుచుకోకపోవడంతో వాస్తవంలో ఒపెక్ం దేశాలు చమురు ఉత్పత్తిని పెంచే పరిస్థితిలో లేవు. దీంతో ఈ అంగీకారం కేవలం కాగితాలకే పరిమితం కానుంది. ఫిబ్రవరి చివర్లో ప్రారంభమైన యుద్ధం కారణంగా ప్రపంచంలోనే చమురు రవాణాకు అత్యంత కీలక మార్గం 'హర్మూజ్ జలసంధి' మూతపడింది. దీనివల్ల చమురు ఎగుమతులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా, కువైట్, అల్జీరియా, కజక్‌స్థాన్, రష్యా, ఒమన్ దేశాలు ఆదివారం సమావేశమై చమురు ఉత్పత్తి పెంపునకు పచ్చజెండా ఊపాయి. రోజుకు 1,88,000 బ్యారెళ్ల మేర చమురు ఉత్పత్తిని పెంచాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. ఇటీవల ఈ సమాఖ్య నుంచి యూఏఈ వైదొలిగిన సంగతి తెలిసిందే. అంతకుముందు జరిగిన సమావేశంలోనూ చమురు ఉత్పత్తి కోటాను రోజుకు 2,06,000 బ్యారెళ్ల మేర పెంచడానికి ఒపెక్ం అంగీకరించింది. ఇలా ఉత్పత్తి పెంచేందుకు నిర్ణయించడం వరుసగా ఇది మూడోసారి. కాల్పుల విరమణ కొనసాగుతున్నా ఉద్రిక్తతలు సద్దుమణిగితే ఆ మేర ఉత్పత్తి పెంచడం సాధ్యమవుతుంది.



**ఒక్క బ్యారెలూ ఎగుమతి చేయలేదు**

గల్ఫ్ దేశాల్లో ఒకటైన కువైట్ ఏప్రిల్ నెలలో ఒక్క బ్యారెల్ చమురు కూడా ఇతర దేశాలకు ఎగుమతి చేయలేదని ట్యాంకర్‌ట్రాకర్ వెబ్‌సైట్ పేర్కొంది. 1991 గల్ఫ్ వార్ తర్వాత నెల రోజుల్లో ఒక్క బ్యారెల్ చమురు కూడా ఎగుమతి చేయకపోవడం ఇదే తొలిసారి అని పేర్కొంది. ఎగుమతిని చేయనప్పటికీ.. ఉత్పత్తి చేసిన క్రూడాయిల్‌ను ఆ దేశం కొంతమేర స్టోరేజీ చేస్తోందని, మరికొంత క్రూడాయిల్‌ను రిఫైన్ ఉత్పత్తులుగా మారుస్తోందని ట్యాంకర్ ట్రాకర్ తెలిపింది.

# డీలాపడ్డ టెక్స్‌టైల్స్ ఎగుమతులు: కారణం ఇదే!

పత్తి వంటి కీలక ఉత్పత్తుల రవాణా (షిప్‌మెంట్‌లు)లో తగ్గుదల కారణంగా టెక్స్‌టైల్స్, గార్మెంట్ ఎగుమతులు 2025--26లో 2.2% తగ్గి 35.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) ఈ విషయాలు వెల్లడించింది. రూపాయిపరంగా కూడా గత ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు 2.1% తగ్గాయి. ఆర్థిక సంవత్సరంలో పత్తి టెక్స్‌టైల్స్ (--3.9%), రెడీమేడ్ దుస్తులు (--1.4%), కార్పెట్లు (--5.3%) వంటి ప్రధాన విభాగాల్లో తగ్గుదల ధోరణి కనిపించింది. అయితే హస్తకళల ఎగుమతులు మాత్రం స్వల్పంగా 1.5% పెరిగాయి. "రూపాయి, డాలర్ మారకం వృద్ధిలో వ్యత్యాసం ఒక వ్యవస్థాత్మక సమస్యకు సంకేతం. భారత్ విలువపరంగా ఎక్కువగా ఎగుమతులు చేస్తున్నప్పటికీ, అంతర్జాతీయంగా డాలర్ల రూపంలో తక్కువ ఆదాయం ఆర్జిస్తోంది. ఉదాహరణకు, మ్యాన్--మేడ్ టెక్స్‌టైల్స్ రూపాయి పరంగా 3.6% పెరిగినా, డాలర్ పరంగా 0.8% తగ్గాయి. అలాగే, గార్మెంట్స్ ఎగుమతులు రూపాయి పరంగా 2.9% పెరిగినా, డాలర్ పరంగా 1.4% క్షీణించాయి" అని జీటీఆర్ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ తెలిపారు. కరెన్సీ క్షీణత వల్లే వృద్ధి కనిపిస్తోందే తప్ప పోటీ సామర్థ్యాల వల్ల కాదని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి కీలకమైన గ్లోబల్ మార్కెట్లలో భారత్ విస్తరించలేకపోవడమో, లేదా మార్కెట్ వాటాను కోల్పోవడమో జరుగుతోందని, ముఖ్యంగా కారి?మక శక్తి ఎక్కువగా ఉండే రంగాల్లో ఇది ప్రస్ఫుటంగా ఉంటోందని వివరించారు.




# అపర కుబేరుడి చేతికి రాజస్థాన్ రాయల్స్.. రూ.15 వేల కోట్లకు కొనేశాడు..!

ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ మరోసారి చేతులు మారింది. పంతొమ్మిదో సీజన్ ఆరంభానికి ముందు జైపూర్‌కు చెందిన ఈ ఫ్రాంచైజీని కల్ సొమాని గ్రూప్ కొనుగోలు చేయగా.. ఇప్పుడు బ్రిటన్‌లో నివసిస్తున్న ప్రవాస భారతీయుడు లక్ష్మి మిట్టల్ భారీ ధరకు దక్కించుకున్నాడు. 1.65 బిలియన్ డాలర్లకు (భారతీయ కరెన్సీలో రూ.15,660 కోట్లు) రాజస్థాన్ జట్టును ఈ వ్యాపార దిగ్గజం సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ మధ్యలోనే రాజస్థాన్ రాయల్స్‌కు కొత్త బాస్ చేతుల్లోకి వెళ్లింది. స్టీల్ వ్యాపారంలో దిగ్గజం లక్ష్మి మిట్టల్ కుటుంబం భారీ ధరకు రాజస్థాన్ యాజమాన్యం హక్కులు సాధించింది. ఫ్రాంచైజీలో 75 శాతం వాటా మిట్టల్ కుటుంబానిది కాగా.. సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అదార్ పూనావాలా, మనోజ్ బడాలేలు సహ యజమానులుగా కొనసాగనున్నారు. ఐపీఎల్ ఆరంభ సీజన్ జట్లలో ఒకటైన రాజస్థాన్ రాయల్స్‌ను కొనుగోలు చేయడానికి కుటుంబ నేపథ్యమూ ఓ కారణమని లక్ష్మి మిట్టల్ తెలిపాడు. మాది రాజస్థాన్ కుటుంబం. అందుకే రాజస్థాన్ రాయల్స్‌ను కొనుగోలు చేశా. స్కూల్లో నేను క్రికెట్ ఆడాను. అప్పటి నుంచి నాకు క్రీడలంటే చాలా ఇష్టం. ఎందరో గొప్ప ఆటగాళ్లు రాజస్థాన్ జెర్సీని ధరించారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన భారత దిగ్గజాలూ రాజస్థాన్‌కు ఆడారు. సో.. నేను ఈ గొప్ప జట్టులో భాగం కావాలనుకున్నా. స్టేడియంలో మ్యాచ్ చూస్తూ అభిమానులతో కలిసి రాజస్థాన్ విజయాన్ని కాంక్షించేందుకు ఆతృతగా ఎదురు చూస్తున్నా అని లక్ష్మి మిట్టల్ ఒక ప్రకటనలో వెల్లడించారు. పంతొమ్మిదో సీజన్‌కు ముందే రాజస్థాన్ ఫ్రాంచైజీ వేలంలో భారీ ధర పలికింది. బ్రిటన్‌కు చెందిన కల్ సొమనీ నాయకత్వంలోని సంఘం.. రాబ్ వాల్టన్(వాల్‌మార్ట్), ది హంప్ (ఫోర్డ్) కుటుంబాలు రాజస్థాన్ జట్టును హస్తగతం చేసుకున్నాయి. అయితే.. సీజన్ మధ్యలోనే అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ లక్ష్మి మిట్టల్ కుటుంబం అత్యధిక వాటాను కొనుగోలు చేసింది. 75 శాతం వాటాలో మిట్టల్ ఫ్యామిలీ ఫ్రాంచైజీలో పెద్దన్నలా వ్యవహరించనుంది. అదార్ పునావాలా 18 శాతం, మిగిలిన ఏడు శాతం వాటా మనోజ్ బడలే పేరున ఉంది.



### సునీల్ నరైన్ సరికొత్త చరిత్ర




కేకేఆర్ స్టార్ స్పిన్నర్ సునీల్ నరైన్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో 200 వికెట్లు తీసిన తొలి విదేశీ బౌలర్‌గా, ఓవరాల్‌గా మూడో బౌలగా రికార్డు నెలకొల్పాడు. ఒకే ఫ్రాంచైజీ తరఫున ఈ ఘనత సాధించిన ఏకైక బౌలర్‌గానూ రికార్డుల్లోకెక్కాడు. నరైన్ తన ఐపీఎల్ కెరీర్ ప్రారంభం నుంచి (2012) కేకేఆర్‌కు మాత్రమే ఆడాడు. ఐపీఎల్‌లో 200 వికెట్లు తీసిన మిగతా ఇ?ద్దరు బౌలర్లు చహల్ (228), భువనేశ్వర్ కుమార్ (215) ఒకటికి మించి ఫ్రాంచైజీలకు ప్రాతినిథ్యం వహించారు. నరైన్ తన 197 మ్యాచ్‌ల ఐపీఎల్ కెరీర్‌లో ఓ 5 వికెట్ల ప్రదర్శన, ఏడు 4 వికెట్ల ప్రదర్శనల సాయంతో 201 వికెట్లు తీశాడు. నరైన్ ఎకానమీ (6.79) టాప్-2 బౌలర్లు చహల్ (8.02), భువీ (7.68) కంటే తక్కువ ఉండటం? మరో రికార్డు. ఐపీఎల్ 2026లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఇవాల్టి (మే 3) మధ్యాహ్నం మ్యాచ్‌లో నరైన్ ఈ చారిత్రక మైలురాయిని అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో నరైన్ 4 ఓవర్లలో 31 పరుగులకు 2 వికెట్లు తీశాడు. తొలుత తీసిన సలీల్ అరోరా వికెట్ నరైన్‌కు డబుల్ సెంచరీ వికెట్. ఆతర్వాత అతను కీలకమైన ఇషాన్ కిషన్ వికెట్ కూడా తీసి సన్‌రైజర్స్‌ను భారీ దెబ్బ కొట్టాడు. మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేస్తున్న సన్‌రైజర్స్ కేకేఆర్ బౌలర్ల ధాటికి 17.3 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తుంది. నరైన్‌తో పాటు వరుణ్ చక్రవర్తి (4-0-36-3), వైభవ్ ఆరోరా (2.3-0-23-1) కార్తీక్ త్యాగి (3-0-24-1), గ్రీన్ (3-0-34-1), అనుకూల్ రాయ్ (1-0-8-1) సన్‌రైజర్స్‌ను ఇబ్బంది పెట్టారు. సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌లో ట్రవిస్ హెడ్ (61) అర్ధ సెంచరీతో సత్తా చాటగా.. ఇషాన్ కిషన్ (42) రాణించాడు. మిగతా ఆటగాళ్లలో అభిషేక్ శర్మ 15, క్లాసెన్ 11, స్మరణ్ రవిచంద్రన్ 4, అనికేత్ వర్మ 6, సలీల్ అరోరా 2, కమిన్స్ 10, శివాంగ్ కుమార్ 1 పరుగుకు ఔటయ్యారు. హర్షల్ పటేల్ 1, ఎషాన్ మలింగ 1 పరుగుతో క్రీజ్‌లో ఉన్నారు.

## స్పోర్ట్స్

### చరిత్ర సృష్టించిన సీఎస్‌కే చిచ్చర పిడుగు



ఐపీఎల్-2026లో చెన్నై సూపర్ కింగ్స్ యువ ఆటగాడు కార్తీక్ శర్మ ఎట్టకేలకు తన బ్యాట్ ఝుళిపించాడు. ఈ ధనాధన్ లీగ్‌లో భాగంగా శనివారం చెపాక్ వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కార్తీక్ అద్భుతమైన హాఫ్ సెంచరీతో మెరిశాడు. 160 పరుగుల లక్ష్య చేధనలో అతడు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. మొత్తంగా 40 బంతులు ఎదుర్కొన్న కార్తీక్.. 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 54 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ క్రమంలో కార్తీక్ శర్మ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్‌పై సీఎస్‌కే తరఫున హాఫ్ సెంచరీ సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా కార్తీక్ నిలిచాడు. కార్తీక్ కేవలం 20 ఏళ్ల 6 రోజుల్లో ఈ ఫీట్‌ను సాధించాడు. ఓవరాల్‌గా ముంబైపై తక్కువ వయసులో 50కు పైగా పరుగులు చేసిన జాబితాలో కార్తీక్ మూడో స్థానంలో నిలిచాడు. తొలి రెండు స్థానాల్లో సంజూ శాంసన్, శుభ్‌మన్ గిల్ ఉన్నారు. కాగా గతేడాది జరిగిన మినీ వేలంలో కార్తీక్ శర్మను రూ.14 కోట్ల భారీ ధరకు సీఎస్‌కే కొనుగోలు చేసింది. అయితే సీజన్ ఆరంభ మ్యాచ్‌లలో అతడు రాణించకపోవడంతో ఫ్యాన్స్ విమర్శించారు. కానీ ఇప్పుడు తనలోని అసలైన ఆటను కార్తీక్ బయటపెట్టాడు.



## యశ్‌తో బోల్డ్ సీన్స్.. తొలగించాలంటూ హీరోయిన్ రిక్వెస్ట్!

కేజీయఫ్ 2 లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత కన్నడ స్టార్ యశ్ నటించిన పాన్ వరల్డ్ చిత్రం టాక్సిక్. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మార్చిలోనే విడుదల కావాల్సింది. కానీ చివరి నిమిషంలో జూన్ 4వ తేదికి వాయిదా వేశారు. ఇప్పుడు జూన్‌లో కూడా ఈ చిత్రం విడుదల కావడం లేదు. సినిమా ఔట్‌పుట్ బాగా వచ్చిందని..ప్రపంచ వ్యాప్తంగా పెద్ద ఎత్తున రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. సినిమా ప్రమోషన్స్ కోసమే వాయిదా వేస్తున్నట్లు యశ్ ప్రకటించారు. కొత్త తేదిని త్వరలో ప్రకటించనున్నారు. ఇదిలా ఉంటే.. ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ గాసిప్ నెట్టింట వైరల్ అవుతుంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ.. చిత్రబృందానికి వింత విజ్ఞప్తి చేసిందట. షూటింగ్ సమయంలో కథ డిమాండ్ మేరకు యశ్, కియారాల మధ్య కొన్ని బోల్డ్ సీన్లు చిత్రీకరించారట. ఇలాంటి సన్నివేశాలు ఉంటాయని కియారాకి ముందే చెప్పారట. ఆమె అన్నింటికి ఒప్పుకొనే సినిమాకు సైన్ చేసిందట. ఇష్టంతోనే బోల్డ్ సీన్లు చేసినప్పటికీ.. ఫైనల్ కట్ చూసి ఇప్పుడు ఆమె అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. బోల్డ్ సీన్లు తెరపై మరింత ఘటూగా ఉన్నాయని..వాటిని అలాగే చూపిస్తే తన ఇమేజ్‌పై ప్రభావం పడుతుందని భయపడుతుందట. అందుకే వాటిని తొలగించడా లేదా నిడివి తగ్గించే ప్రయత్నం చేయమని దర్శకురాలికి రిక్వెస్ట్ చేసినట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే ఆయా సన్నివేశాలు కథకి చాలా కీలకమని..వాటిని తొలగిస్తే సినిమాలోని భావోద్వేగ తీవ్రత తగ్గుతుందని భావిస్తున్నారట. మరి కియారా రిక్వెస్ట్ మేరకు ఆ సీన్లను తొలగిస్తారా లేదా అలానే ఉంచుతారా అనేది తెలియాలంటే రిలీజ్ వరకు ఎదురు చూడాల్సిందే.

## గ్లామర్ పాత్రలకు బ్రేక్ .. శ్రీలీల కెరీర్‌లో కొత్త మలుపు



టాలీవుడ్‌లో తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల ఇప్పుడు తన కెరీర్‌లో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. 'పెళ్లిసందడి' సినిమాతో అలరించిన ఆమె, అద్భుతమైన డాన్స్, ఆకట్టుకునే నటనతో యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. వరుసగా స్టార్ హీరోల సరసన నటిస్తూ కెరీర్ గ్రాఫ్‌ను వేగంగా పెంచుకున్నప్పటికీ, ఇటీవల ఆమె నటించిన కొన్ని భారీ సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయాయి. ఈ నేపథ్యంలో శ్రీలీల తన రూట్‌ను మార్చుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు గ్లామర్, కమర్షియల్ పాత్రలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చిన ఆమె, ఇకపై బలమైన కథాంశం ఉన్న సినిమాలపై దృష్టి పెట్టాలని భావిస్తోంది. ముఖ్యంగా కుటుంబ కథా చిత్రాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉన్న పాత్రల్లో నటించాలని తన కోరికను వెల్లడించింది. ఇక ప్రస్తుతం ఈ యంగ్ హీరోయిన్ కోలీవుడ్‌పైనా ఫోకస్ పెంచింది. ఇప్పటికే 'పరాశక్తి' అనే తమిళ చిత్రంతో అక్కడి ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, ఇప్పుడు ధనుష్ సరసన ఆయన 55వ చిత్రంలో నటిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే బాలీవుడ్‌లో కూడా ఓ సినిమాతో బిజీగా ఉంది. అయితే తన కెరీర్ ప్రయాణంపై స్పందించిన శ్రీలీల, "వైవిధ్యభరితమైన పాత్రలే నటిగా నాలోని పూర్తి ప్రతిభను బయటకు తీస్తాయి. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కావడం ఇష్టం లేదు. ప్రేక్షకులకు గుర్తుండిపోయే పాత్రలు చేయాలనుకుంటున్నాను" అని పేర్కొంది. అందుకే ఇకపై కథల ఎంపికలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తానని తెలిపింది. శ్రీలీల చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆమె తీసుకున్న ఈ కొత్త దిశలోని నిర్ణయం కెరీర్‌కు ఎంతవరకు సహాయపడుతుందో చూడాలి. అయితే నటిగా మరింత వైవిధ్యం చూపించాలని ఉన్న ఆమె తపనను అభిమానులు స్వాగతిస్తున్నారు.కాగా, శ్రీలీల చివరిగా పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలో నటించింది. ఈ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది.

## పూజా కార్యక్రమాలతో మొదలైన గోపీచంద్ కొత్త సినిమా.. వి.వెంకట్ దర్శకత్వంలో భారీ ప్రాజెక్ట్!



యాక్షన్ హీరో గోపీచంద్ తన 34వ చిత్రాన్ని ఆదివారం నాడు పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభించారు. 'యాత్ర', 'ఆనందో బ్రహ్మ' వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా. యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వి.వెంకట్, ఒక గ్రిప్పింగ్ మరియు రూటెడ్ కథతో ఈ సినిమాను వెండితెరపై ఆవిష్కరించబోతున్నారు. ఇటీవల విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచింది. మండుతున్న ఆకాశం, ఒక కొండపై గంభీరంగా నిలబడిన బ్లాక్ పాంథర్ విజువల్స్ చూస్తుంటే, ఇది ఒక ఇంటెన్స్ మైథికల్ యాక్షన్ డ్రామా అని స్పష్టమవుతోంది. ఈ చిత్రానికి టాలీవుడ్ టాప్ టెక్నీషియన్స్ పనిచేస్తున్నారు. సామ్ సి.ఎస్ (ఝుఎ జూ) సంగీతాన్ని అందిస్తుండగా, శామ్‌దత్ ఐఎస్‌సి ఛాయాగ్రహణం బాధ్యతలు చేపట్టారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, రామకృష్ణ-మౌనిక ప్రొడక్షన్ డిజైనర్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం గోపీచంద్ 'భరత వర్ష' అనే పీరియడ్ చిత్రంలో నటిస్తుండగా, ఆ సినిమా పూర్తయిన వెంటనే ఈ కొత్త ప్రాజెక్ట్ షూటింగ్ ప్రారంభం కానుంది.



## ఓటీటీకి డెకాయిట్ మూవీ..

అడివి శేష్ హీరోగా షానిల్ డియో తెరకెక్కించిన యాక్షన్ మూవీ 'డెకాయిట్'. సుప్రియ యార్లగడ్డ నిర్మించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. ఇక ఈ మూవీని ఏప్రిల్ 10న రిలీజ్ చేశారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ పరంగా ?అదరగొట్టింది. తొలిరోజే రూ. 15 కోట్లతో రికార్డ్ క్రియేట్ చేసింది. అంతేకాకుండా కేవలం మూడు రోజుల్లోనే రూ.34.77 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. తాజాగా ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ వచ్చేసింది. ఈ చిత్రాన్ని మే 8వ తేదీ నుంచి స్ట్రీమింగ్ చేయనున్నారు. ?అమెజాన్ ప్రైమ్ వేదికగా ఈ సినిమా అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ మూవీ తెలుగుతో పాటు కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. కాగా.. ఈ చిత్రంలో అనురాగ్ కశ్యప్, ప్రకాశ్ రాజ్, కామాక్షి భాస్కర్ల కీలక పాత్రల్లో నటించారు.

## బ్రేకప్ తర్వాత మళ్లీ ప్రేమలో పడ్డ అక్షరా సింగ్.. కానీ ప్రియుడి పేరు మాత్రం సీక్రెట్‌గానే..!



భోజ్‌పురి సినీ పరిశ్రమలో ఒకప్పుడు హాట్ టాపిక్‌గా నిలిచిన పవన్ సింగ్- అక్షరా సింగ్ ప్రేమకథ మరోసారి వార్తల్లో నిలిచింది. గతంలో ఈ ఇద్దరి రిలేషన్‌షిప్ పెద్ద చర్చకు దారితీసిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు బ్రేకప్ తర్వాత అక్షరా సింగ్ మళ్లీ ప్రేమలో పడినట్లు వెల్లడించడం ఆసక్తికరంగా మారింది. ఇటీవల ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో మాట్లాడిన అక్షరా సింగ్ తన లవ్ లైఫ్ గురించి ఓపెన్ అయ్యారు. "అవును, నేను ప్రస్తుతం ప్రేమలో ఉన్నాను" అని స్పష్టంగా చెప్పారు. అయితే ఆ ప్రేమ గురించి పూర్తి వివరాలు వెల్లడించడానికి ఇంకా సమయం ఉందని పేర్కొన్నారు. "ప్రేమ అనే పదంలోని మొదటి అక్షరం వద్దనే ఉన్నాను. పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాత మరిన్ని విషయాలు చెబుతాను" అంటూ ఆసక్తికరంగా స్పందించారు. గతంలో పవన్ సింగ్‌తో అక్షరా సింగ్ ప్రేమలో ఉన్నారని, ఇద్దరూ పెళ్లి చేసుకుంటారని కూడా ప్రచారం జరిగింది. కానీ 2018లో పవన్ సింగ్ జ్యోతి సింగ్‌ను వివాహం చేసుకోవడంతో వారి బంధం ముగిసింది. అనంతరం అక్షరా సింగ్ ఆయనపై పలు ఆరోపణలు చేయడం కూడా పెద్ద చర్చకు దారితీసింది. ఇప్పుడు మళ్లీ ప్రేమలో ఉన్నానని చెప్పినప్పటికీ, తన ప్రియుడి పేరును మాత్రం అక్షరా సింగ్ వెల్లడించలేదు. "పేరు చెప్పితే దిష్టి తగులుతుందేమో అనిపిస్తోంది" అంటూ చిరునవ్వుతో సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం తన ప్రేమను అర్థం చేసుకునే దశలో ఉన్నానని, భవిష్యత్తులో భాగస్వామి మనస్తత్వం తనకు సరిపోతుందా లేదా అన్నది తెలుసుకున్న తర్వాతే పెళ్లి గురించి ఆలోచిస్తానని ఆమె స్పష్టం చేశారు. మొత్తానికి, గత ప్రేమ విఫలమైనా ముందుకు సాగుతూ కొత్త జీవితాన్ని ఆహ్వానిస్తున్న అక్షరా సింగ్ నిర్ణయం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. మరి ఈ అమ్మడు తన లవ్‌కి సంబంధించిన పూర్తి విషయాలు ఎప్పుడు బయట పెడుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ఓటీటీలోకి మలయాళం బ్లాక్ బస్టర్ 'భరతనాట్యం 2: మోహినియాట్టం'



మలయాళ చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టించిన బ్లాక్ బస్టర్ మూవీ 'భరతనాట్యం 2: మోహినియాట్టం' డిజిటల్ ప్రియుల ముందుకు వచ్చేస్తోంది. కృష్ణదాస్ మురళి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ డార్క్ కామెడీ థ్రిల్లర్, థియేటర్లలో భారీ వసూళ్లను సాధించడమే కాకుండా సుమారు రూ.40 కోట్ల కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద విజేతగా నిలిచింది. ఇక థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ వేదికగా మే 8వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. సైజు కురుప్, సూరజ్ వెంజరమూడు, జగదీష్, వినయ్ ఫోర్ట్ వంటి హేమాహేమీలు నటించిన ఈ సినిమాలో రాపర్ బేబీ జీన్ కీలక పాత్రలో మెరిశారు. 2024లో వచ్చిన 'భారతనాట్యం' సినిమాకు ఇది సీక్వెల్. మొదటి భాగంలో భరతన్ నాయర్ కుటుంబం చుట్టూ ఉన్న రహస్యాలు, కుటుంబ గౌరవం కోసం వారు పడే ఇబ్బందులను చూపించారు. ఈ రెండో భాగం ఆ కథను మరింత ముందుకు తీసుకెళ్తుంది. భరతన్ నాయర్ మరణం తర్వాత అతని కుటుంబ సభ్యులు ఎదుర్కొనే చిత్రవిచిత్రమైన సంఘటనల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ముఖ్యంగా భరతన్ నాయర్ రెండో భార్య మరియు ఆమె పిల్లలు కథలోకి ప్రవేశించినప్పుడు అసలు గందరగోళం మొదలవుతుంది. కుటుంబ సభ్యులందరూ కలిసి తమ పూర్వీకుల ఊరికి వెళ్లాల్సి వస్తుంది. అక్కడ వారికి అనుకోని విధంగా కొన్ని వింతైన, అడపాదడపా భయపెట్టే సమస్యలు ఎదురవుతాయి. ఈ చిక్కుల నుంచి బయటపడటానికి వారు చేసే ప్రయత్నాలు, ఒకరినొకరు మోసం చేసుకోవడం, తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వంటివి సినిమాలో డార్క్ కామెడీ శైలిలో చూపించారు. అస్సలు ఊహించని పరిస్థితుల్లో ఒక నేరంలో ఇరుక్కుపోయిన ఈ కుటుంబం, తమ తెలివితేటలతో ఆ సమస్య నుండి ఎలా బయటపడింది? తమ మధ్య ఉన్న మనస్పర్థలను ఎలా పరిష్కరించుకుంది? అనేది ఈ సినిమా కథ. గత ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, విలక్షణమైన కథనంతో మలయాళ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. క్రైమ్ కామెడీ మరియు ఫ్యామిలీ డ్రామా కలయికతో రూపొందిన ఈ మూవీ ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ ద్వారా డిజిటల్ ప్రేక్షకులకు కూడా చేరువ కానుంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,